
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

మంగళవారం 09 డిసెంబర్ 2025





## రఘునాథపాలెం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన

# రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండల పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం రఘునాథ పాలెం మండలంలోని పూటణి తండ, సూర్య తండ, భాద్య తండ, హరియ తండ,పరికలబొడు తండ, జింకల తండ, పువ్వాడ ఉదయ్ నగర్, లచ్చిరం తండ, దొనబండ, ఈర్లపూడి, మంచుకొండ గ్రామాలను సందర్శిస్తూ, గ్రామస్థులతో మాట్లాడినారు. ఈ పర్యటనలో ఆయన



అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల యుగేంధర్ మాట్లాడుతూ.. రఘునాథ పాలెం మండలంలో నీటి కొరతను అధిగమించేందుకు మంచుకొండలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో రఘునాథ్ పాలెం మండలాన్ని శాశ్వత నీటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి తుమ్మల

2లో

# 1064 టోల్ ఫ్రీ నెంబర్‌తో అవినీతికి అడ్డుకట్ట...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి
- అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్

2లో

## ఈ నెల 21న నిర్వహించనున్న

# లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి...

జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్

2లో




## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో

# మద్యం దుకాణాలు బంద్

- :పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
డిసెంబర్ 11,14,17 తేదీలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. డిసెంబర్ 11 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 11న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్ర యాలను నిలిపివేయాలి .(కొణిజర్ల, రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం )అదేవిదంగా డిసెంబర్ 14 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 12 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 14న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి.(కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి,ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం)

2లో

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా



2లో

# ఈ నెల 21న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి...

## – జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్

ఖమ్మం (సూర్య బ్యూరో):
ఈ నెల 21న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కం న్యాయ సేవా సదన్ చైర్మన్ జీ. రాజగోపాల్ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం సోమవారం న్యాయ సేవా సదన్ లో ఇంచార్జ్ కార్యదర్శి ఎం. కల్పన అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, పెండింగ్ కేసులు సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు, దీనిలో రాజీ పడదగిన అన్ని క్రిమినల్, మోటార్ ప్రమాద, చెక్ బౌన్స్, బ్యాంక్, మనోవర్తి కేసులు, సివిల్ కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరిస్తారని, ఈ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేందుకు కృషి చేయాలన్నారు. మోటార్ ప్రమాద కేసులలో ఇన్సూరెన్స్ కంపెనీలు మానవతా కోణంలో ఆలోచించి త్వరితగతిన నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలన్నారు. కక్షిదారుల విలువైన సమయం, డబ్బు వృధా కాకుండా శాశ్వత అంతిమ పరిష్కారానికి లోక్ అదాలత్ ను ఆశ్రయించాలన్నారు. సివిల్ కేసులలో రాజీ పడడం ద్వారా చెల్లించినటువంటి కోర్టు ఫీజులు సైతం తిరిగి పొందవచ్చు అన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమమని ఇందులో పరిష్కరించుకుంటే అప్పీలుకు వెళ్లే అవకాశం కూడా లేదన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో చట్టం న్యాయంపై అవగాహన లేనివారికి సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరుపక్షాలు గెలుపొందినట్లే అన్నారు. 695 క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు 450, బ్యాంకు కేసులు 100, భార్యాభర్తలకు సంబంధించిన కేసులు 150, మోటర్ ప్రమాద కేసులో 180, సివిల్ దావాలు 295, ఇతర కేసులు 2000 ఇప్పటి వరకు గుర్తించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు న్యాయమూర్తి వెంపటి అపర్ణ, అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, ఇన్సూరెన్స్ న్యాయవాదులు గంగాధర్, సీత రామారావు, రాము, గుప్తా, పోలీసులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





మొదటిపేజీ తరువాయి
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోడౌన్ లోపలి గోడలపై క్రాక్ లను చూసి, వర్షపు నీటికి చెమ్మ రాకుండా, తడి లేకుండా ఉండే విధంగా చూడాలని వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈవిఎంల భద్రత ముఖ్యమైనదని తెలిపారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఏ ఇ లలిత, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి కోడిరెక్కఉమాశంకర్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# రఘునాథపాలెం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్













మొదటిపేజీ తరువాయి
నాగేశ్వరరావు దూరదృష్టి తో నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రస్తావిస్తూ, రైతు బరోసా, రైతు బీమా, కల్యాణలక్ష్మి, శాదీముబారక్ ఆహార భద్రత కార్డులు/రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. అభ్యర్థులు ప్రజల మద్దతు పొందడానికి ఈ పథకాలను ఇంటింటికీ చేర్చి, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలంటూ సూచించారు. ప్రజలు తమ ఓటుతో అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని, సత్యనిష్ఠతో పనిచేసే నాయకులను గెలిపించాలని పిలుపునిచ్చారు. తుమ్మల కుటుంబం ఖమ్మం ప్రజల అభివృద్ధి కోసం మూడు తరాలుగా అంకితభావంతో సేవలందిస్తోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ సేవా యజ్ఞం మరింత బలంగా కొనసాగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకుడు మాస్తాఫా మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 1064 టోల్ ఫ్రీ నెంబర్‌తో అవినీతికి అడ్డుకట్ట...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మొదటిపేజీ తరువాయి
అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అవినీతి నిరోధక వారోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ లను, అవినీతి నిర్మూలన నినాదంతో కూడిన క్యూ ఆర్ కోడ్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జవాబుదారితనంతో ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు అని, ఆ హక్కును లంచంతో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసిబి డిఎస్పి వై. రమేష్, సీఐ బి. బాలాజీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్

## :పోలీస్ కమిషనర్

మొదటిపేజీ తరువాయి
డిసెంబర్ 15 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 17న ఎన్నికల ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలాల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి.(ఏన్కూరు, కల్లూరు,పెనుబల్లి, సత్తుపల్లి,తల్లాడ,వేంసూర్, సింగరేణి) అదేవిధంగా అయా తేదీలలో ఆయా మండలల్లో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు.

ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఒలంపియాడ్ పరీక్షల్లో లెవెల్-1 లో,89మంది విద్యార్థులు ప్రతిభ

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్
ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షల్లో 89 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటి విజయం సాధించారు ప్రతి విద్యార్థిలో ఏదో ఒక సబ్జెక్టులో నైపుణ్యం ఉంటుందని దానిని విద్యార్థి సాధన చేసినప్పుడే అది బయట పడుతుందని అందుకు ప్రతి ఒక్కరూ కృషిచేసి వారిలో ఉన్న తెలివితేటలను చూపించాలని పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ ఉమా, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, ప్రైమరీ ఇంచార్జి రేణుక,ఒలంపియాడ్ ఇంచార్జి, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# పంచాయతీ పోరులో ఉన్నత విద్యా వంతులు అమరనేని అప్పారావు

వైరా రూరల్(సూర్య న్యూస్):-డిసెంబర్ 08 పల్లె పాలనపై ఆసక్తితో పంచాయతీ ఎన్నికల పోరులో పలువురు ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు బరిలోకి దిగారు.చదువుల్లో రాణించి ప్రజల ఆశీస్సులు కోసం రాజకీయ పరీక్షల్లో ప్రయత్నాలు ప్రారంభించారు. మండల పరిధిలోని గొల్లెనపాడు సర్పంచ్ స్థానానికి బిఆర్ఎస్,సిపిఐ,టిడిపి, ఎమ్మార్పీఎస్ పార్టీలు బలపరచిన సిపిఎం పార్టీ అభ్యర్థి అమరనేని అప్పారావు బరిలో నిలిచారు.ఈయన 1984 లో పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో ఓ ప్రైవేట్ కాలేజీని స్థాపించి వేల మంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించి ఫీజులు కట్టి ఉన్నత చదువులు చదివించి తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారు. కరోనా వచ్చిన తర్వాత మిగిలిన విద్యార్థులను గురుకుల పాఠశాలలకు పంపించి రిటైర్మెంట్ తీసుకొని గత ఐదు సంవత్సరాలుగా స్థానిక గ్రామంలో అందరికీ




అందుబాటులో ఉంటూ ఓ ప్రక్క వ్యవసాయం చేసుకుంటూ అనేక మందికి ఉపాధి కల్పిస్తూ.. గ్రామస్థులకు సమస్యలు తీర్చడంలో ముందు ఒంటూ గ్రామం సమస్యలపై అవగాహన కలిగి ఉన్నానని,ఈ నెల 11వ తారీకు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ బరిలో ఉన్న తనకు ఎన్నికల సంఘం కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రాముఖ్యంగా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి పెడతానని, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేస్తానని, అన్నారు. మరోవైపు ఉన్నత చదువులు చదివి గ్రామ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అమరనేని అప్పారావుకు ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారో అని చర్చించుకుంటున్నారు.

# విజయం మాదే

**-గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించండి**
**-ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థి అంబడిపూడి,-అంజనాపురంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయం**
**-కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థి అంబడిపూడి కమల ధీమా వ్యక్తం**

కొణిజర్ల సూర్య న్యూస్ డిసెంబర్ 8 :
మండల పరిధి అంజనాపురం గ్రామంలో తెలుగుదేశం సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థి అంబడిపూడి కమల తన విజయం నల్లేరు పై నడక లాంటిదని నా విజయాన్ని ఎవరు ఆపలేరని గ్రామంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి రోజు రోజు కు బ్రహ్మరథం పడుతున్నారని గ్రామంలో ఏ వీధికి వెళ్ళినా కూడా రోజు రోజుకు మంచి స్పందన వస్తుందని కమల మీడియాతో అన్నారు ఇప్పటికే నామినేషన్ వేసిన వద్ద నుండి కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లో రోజు రోజుకు



ఓడిపోతామనే భయము మొదలైందని ఆమె ధీమా వ్యక్తం చేశారు అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ సిపిఎం పార్టీలు చాలా దృఢంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తున్నారని ఆమె అన్నారు నా విజయం తప్పకుండా వరిస్తుందని నాకు గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని గ్రామ ప్రజలు ముమ్మాటికి కల్పిస్తున్నారని ఆమె తన ఆనందాన్ని వ్యక్తం చేశారు గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల వల్లే ఎక్కడ చూద్దామన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయాన్ని వరించబోతున్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు అనంతరం కమల మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నన్ను గుర్తించి నాకు ఈ అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రచారంలో రోజు రోజుకు విజయం వైపు దూసుకుపోతుందని ఆమె అన్నారు ఈ విజయాన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఆపలేరని ఆమె ముమ్మాటికీ ధీమాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అంజనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డివైడర్ నిర్మాణ పనుల్లో జాగ్రత్తలు తీసుకోండి

**- ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసినసూర్య మేజర్ న్యూస్ ఏఐవైఎఫ్**

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:
జలగం నగర్ నుండి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు నిర్మాణం చేపడుతున్న డివైడర్ పనుల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ నాయకుడు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పెద్ద తండాలోని ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంకర, ఇసుక కుప్పలు రోడ్డుపై పోసి అలాగే వదిలేయడంతో రాత్రిపూట వాహనదారులు ప్రమాదాలకు లోనై తీవ్ర గాయాలు పాలవుతున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రమాదాలు జరగకుండా తగు నివారణ చర్యలు తక్షణమే తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఘనపరపు ఉపేందర్ మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అర్ధనారీశ్వరీ దేవి అలంకారంలో శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారు

కల్లూరు సూర్య టౌన్ న్యూస్
డిసెంబర్ 8 :
మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పీ క్రాస్ రోడ్డు తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన గల ప్రముఖ శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారి నాలుగవ వార్షికోత్సవ మహోత్సవం జాతర తిరుణాల్లా వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు అందులో భాగంగా ఆఅమ్మవారి కి శ్రీ అర్ధ నారీశ్వరి దేవి రూపంలో ప్రత్యేక పూజ ఘనంగా నిర్వహించారు అర్చకులు యలమంచి సత్యనారాయణ శాస్త్రి మిరంగంటి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో గణపతి పూజ అంకురార్పణ పంచామృతాభిషేకం రక్షాబంధనం దీక్ష కంకణం పూజలు నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ్మ దంపతులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమమే నా ధ్యేయం!

**- ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దుతా.**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే కోరం కనకయ్య గారి ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా**

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
రుక్కీ తండా గ్రామపంచాయతీ ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి గుగులోతు రమా రవి పేర్కొన్నారు.రుక్కీతండా పంచాయతీలో సోమవారం ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రుక్కీతండా తండా పంచాయతీ స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో పంచాయతీ ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తా అన్నారు.ఉన్నత విద్యను అభ్యసించి...ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర సమాచార రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆశీస్సులతోముందుకు వచ్చానని అన్నారు.ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే... రుక్కీతండా ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు.



# అమ్మ ఆశీర్వాదం ప్రతి ఒక్కరు కోరుకోవాలి

**-వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి**





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
వాసవి గార్డెన్స్ లో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా కాన్ఫరెన్స్ జయ వెంకటేశ్వర వైభవం నందు నిర్వహించడం జరిగింది. జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు చే నేలకొండపల్లి వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు సూపర్ బెస్ట్ ప్రెసిడెంట్, సూపర్ బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, ఇంటర్నేషనల్ ఐ ఈ సి ఆఫీసర్స్ జిల్లా కార్యవర్గ సభ్యులు అవార్డులు అందుకున్న డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావును అభినందించారు.
ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ రేగూరి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, తెల్లాకుల అశోక్, జయశ్రీ,కొత్త కరుణ,దోసపాటి ఉషారాణి,కురవెల్లి స్వాతి,వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం,యర్రా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 09 డిసెంబర్ 2025

# మహోన్నత ఘట్టం సాక్షాత్కరించిన రోజు డిసెంబర్ 9

**-మాజీ ఎంపీ నామ**
**-తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో!' నినాదంతో ఢిల్లీని వణికించిన ఉద్యమం**
**-పార్లమెంట్ వేదికగా తెలంగాణ బిల్లు కోసం పోరాడిన రోజుల్ని గుర్తు చేసిన మాజీ ఎంపీ నామ**
**-తెలంగాణ పోరాటంలో అమరుల త్యాగాలను తరతరాలకు తెలియజేయాలి**
**-డిసెంబర్ 9 'విజయ్ దివాస్' ఘనంగా జరపాలి**
**-పార్టీ శ్రేణులకు మాజీ ఎంపీ నామ పిలుపు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించి కేసీఆర్ దీక్ష, తెలంగాణ పోరాటం, అమరుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్ తరాలకు గుర్తుచేయాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులను కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరు దశాబ్దాలుగా అనేక దశల్లో జరిగిన ఉద్యమంలో భాగంగా, స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకోవాలనే తుది సంకల్పంతో కేసీఆర్ చేపట్టిన దీక్ష ఫలించిన మహోన్నత ఘట్టం సాక్షత్కరించిన రోజు డిసెంబర్ 9 అని నామ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగిందని నాటి తెలంగాణ పోరాటాన్ని, అమరుల త్యాగాలను నామ స్మరించుకున్నారు.చావు%-%బతుకుల మధ్య ఉన్న.. తెలంగాణ రాష్ట్ర సాధన సంకల్పానికి ఊపిరి పోసిన నాయకుడు కేసీఆర్

"తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా ఉప్పొంగించిన ఘనత కేసీఆర్‌దేనని నామ పేర్కొన్నారు. ప్రాణాలకు తెగించి, నిమ్స్ ఆస్పత్రిలో చావు-బతుకుల మధ్య ఉండి కూడా తెలంగాణ రాష్ట్ర సాధన సంకల్పాన్ని ఊపిరి పోస్తూ ముందుకు నడిపిన నాయకుడు కేసీఆర్ అంటూ కొనియాడారు. నాడు పదిహేనవ లోక్‌సభలో తాను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా, తెలంగాణ రైతు బిడ్డగా పార్లమెంట్‌లో జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో స్వయంగా కేసీఆర్ దీక్ష అంశాన్ని లేవనెత్తి సభలో చర్చకు తీసుకురావాలని పోరాడానన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం సహచర సభ్యుడు, ఒక ఉద్యమ నాయకుడు ఆమరణ నిరాహార దీక్షలో ఉండి చావు-బతుకుల మధ్య ఆస్పత్రిలో ఉన్నారని, ఆ దీక్షను విరమింపజేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆ సమావేశంలో తాను స్పష్టంగా చెప్పానన్నారు. తాను వ్యక్తం చేసిన అభిప్రాయానికి అన్ని పార్టీల వారు మద్దతు తెలిపారని, నాడు బీజేపీ తరపున దివంగత నేత సుష్మా స్వరాజ్ కూడా ఈ అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రస్తావించారన్నారు. దీక్షలో ఉన్న కేసీఆర్ పరిస్థితిని పార్లమెంట్ వేదికపై గట్టిగా ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాలని నిరంతరం గళమెత్తామని తెలిపారు. అంతేకాకుండా



స్పీకర్ ఫార్మాట్‌లో తాను, కేసీఆర్ ఇద్దరం కూడా రాజీనామా పత్రాలు సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై పార్లమెంట్‌లో గళమెత్తి, సభను స్థంభింపజేసిన రోజులవని తెలియజేసారు. ఆ పోరాటాల ఫలితంగానే తెలంగాణ బిల్లు ముందుకు వచ్చి రాష్ట్ర ఆవిర్భావానికి దారి తీసిందని స్పష్టం చేశారు.

**తెలంగాణ చరిత్రను తరతరాలకు గుర్తు చేయాలి - తెలంగాణ రైతు బిడ్డగా బిల్లు పై తొలి ఓటు**

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమం ఉప్పొంగి, ఢిల్లీ మెడలు వంచి చివరికి తెలంగాణ సాధించామన్నారు, తెలంగాణ బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టిన వేళ స్వరాష్ట్రం కోసం తెలంగాణ రైతు బిడ్డగా తానే తొలి ఓటు వేసిన విషయాన్ని నామ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందన్నారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా ప్రాణాలకు తెగించి తెలంగాణ తీసుకొచ్చారని, ఆనాటి ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం నేటి తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువరాదన్నారు. అందుకే డిసెంబర్ 9 'విజయ్ దివాస్'ను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించి ఉద్యమ చరిత్రను ప్రజలకు గుర్తు చేయాలని నామ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ముజ్జుగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి ఇంటిపై దాడి..!

**-రాళ్ల తో దాడి...కర్రలతో హత్యాయత్నం**
**-మంత్రి పొంగులేటి ఇలాకాలో బీఆర్ఎస్ దౌర్జన్యం**
**-ముజ్జుగూడెంలో ఉద్రిక్తత... టెన్షన్...టెన్షన్...**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించేందుకు బీఆర్ఎస్ కవ్వింపు చర్యలకు పాల్పడుతుంది.ఏకంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఇంటి పై దాడి చేసి... హత్యాయత్నం కు పాల్పడ్డారు... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యం కు పాల్పడ్డారు...దీంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఓటర్లు...ప్రజలు టెన్షన్... టెన్షన్‌తో గడుపుతున్నారు...రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలం లో ముజ్జుగూడెంలో బీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యం మరింత పెరిగింది. సోమవారం తెల్లవారుజామున అభ్యర్థి ఇంటిపై టిఆర్ఎస్ నాయకులు దాడి చేశారు.ఇంటిపై రాళ్ల వర్షం కురిపించారు.హత్య చేసేందుకు కర్రలు చేత



పట్టుకొని వచ్చి హల్ సెల్ చేశారు.భయంతో అభ్యర్థి కుటుంబం ఇంట్లో తలుపులు తీయకుండా భయంతో బిక్కుబిక్కుమంటూ గడిపారు .గ్రామ ంలో విషయం తెలుసుకొని పెద్ద ఎత్తున అభ్యర్థి ఇంటికి చేరుకున్నారు. దీంతో ముజ్జుగూడెంలో ఉద్రికత పరిస్థితులు నెలకొన్నాయి. సమోసాత్మక గ్రామంగా ఉన్న ముజ్జుగూడెంలో మళ్లీ గతం పునరావృతం అవుతుందా అనే విధంగా చర్చించుకుంటున్నారు. మొత్తం ప్రజలు,ఓటర్లు టెన్షన్... టెన్షన్ గా ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేణుక ఇంటిపై దాడి...హత్యాయత్నంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు డాగ్స్ స్కాడ్తో విస్తృతంగా తనిఖీలు చేశారు. పోలీసులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా బాధితురాలు తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కాంగ్రెస్,టిడిపి నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేగినాటి లక్ష్మి నరసయ్య,కొమ్మూరి ప్రసాద్,రాయపూడి నవీన్,జెర్రిపోతుల అంజని, వంగవీటి నాగేశ్వరరావు,బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న,జెర్రిపోతుల సత్య నారాయణ,మైసా శంకర్,కడియాల నరేష్, మద్దినేని మహేష్, పావులూరి వెంకటేశ్వర్లు,అక్కినేని నాగేశ్వరరావు,గుడిపాటి ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తా

**-మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత అన్నారు.మేజర్ పంచాయతీలో సోమవారం ఇంటింటా విస్రుతంగా ప్రచారం నిర్వహించారు.నేలకొండపల్లి మేజర్ పంచాయతీ'ని రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహాకారంతో పంచాయతీ ని అభివృద్ధి చేస్తానని అన్నారు. నేలకొండపల్లి పంచాయతీ ని అన్ని రకాలు గా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు.స్థానిక ఆడబిడ్డ గా నేలకొండపల్లి లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల ను దశల వారీగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు.తన గెలుపు కోసం అహర్నిషలు శ్రమిస్తున్న కాంగ్రెస్,టీడీపీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయపూడి నవీన్,జెర్రిపోతుల అంజని,వంగవీటి నాగేశ్వరరావు,బొడ్డు బొందయ్య,ఎం వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ,మైసా శంకర్,కడియాల నరేష్,మద్దినేని మహేష్, అక్కినేని నాగేశ్వరరావు, గుడిపాటి ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షించి ప్రచారంలో పాల్గొన్నారు

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



సోమవారం కూసుమంచి మండలం కూసుమంచి గ్రామపంచాయతి ఎన్నికలలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి కొండా కృష్ణవేణి ఉంగరం గుర్తు కు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటి ప్రచారం లో పాల్గొని కోరిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ . ఈ సందర్బంగా వారితో పాటు ఖమ్మం కాంగ్రెస్ నాయకులు,కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గొనె భుజంగ రెడ్డి, వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని వారి విజయ్యాన్ని కాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## - కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి
## -అరేంపుల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండి సతీష్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, అఖిలపక్ష పార్టీల మద్దతుతో ఆరెంపుల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బండి సతీష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండి సతీష్ గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ శ్రేణులు సోమవారం అరెంపుల లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండి సతీష్, బండి జగదీష్ మాట్లాడుతూ అభివృద్ధిలో పోటీపడి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూస్తామని ఒక్కసారి సర్పంచిగా అవకాశం కల్పిస్తే అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. భారీ ర్యాలీ ప్రచారంలో భాగంగా కత్తెర గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ, నిరంతర విద్యుత్ సరఫరా పై ప్రత్యేక దృష్టి, వీధి దీపాలు, ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి, ఉచిత ఆరోగ్య శిబిరాలు,ప్రభుత్వ విద్య పై ప్రత్యేక దృష్టి, పాఠశాలల అభివృద్ధి చేయడం, పాఠశాలలో చదివి విద్యార్థులకు నగదు పారితోషకాలు, అంగన్వాడీల అభివృద్ధి, మహిళల శ్రేయస్సు కోసం



ప్రత్యేక చర్యలు, శాంతి భద్రతల కమిటీలు ఏర్పాటు, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి, పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. తమ బిడ్డగా, విద్యావంతులుగా, ఒక సేవకులు గా అవకాశం కల్పించాలని అందరికీ అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవ చేస్తామన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులు యువత సహకారాన్ని అందించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓ రాజకీయ పార్టీకి కొమ్ము కాస్తున్న తురకగూడెం ఫీల్డ్ అసిస్టెంట్ "వసుకుల రామారావు"

## - గ్రామ సర్పంచి 4వార్డు సభ్యుడి డోర్ పోస్టర్ పై ప్రచురణకర్తగా పేరు నమోదు.
## - ప్రభుత్వ సెక్టార్లో పనిచేస్తూ రాజకీయ ప్రచారం చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించా లంటున్న ప్రజలు
## - ఫీల్డ్ అసిస్టెంట్ వసుకుల రామారావుపై ఎంపీడీవో, ఏపీవో, తాహ సిల్దారులకు ఫిర్యాదు చేసిన గ్రామ ప్రజలు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**

మండలంలోని తురకగూడెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వసుకుల రామారావు గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓ రాజకీయ పార్టీ తరఫున ప్రచారం చేస్తూ ఇంకా కాస్త ముందుకెళ్తూ తన పేరును గ్రామ సర్పంచ్ నాలుగో వార్డు సభ్యుల డోర్ పోస్టర్ పై ప్రచురణకర్తగా సైతం పేరుతో డోర్ పోస్టర్లు అంటించడం తుర్కగూడెం గ్రామంలో చర్చినియాంశంగా మారింది. ఏ రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రభుత్వ సెక్టార్ లో ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తున్న రామారావు ఓ రాజకీయ పార్టీ తరఫున పనిచేయటమేమిటని అనేకమంది ప్రజల్లో నుండి విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో సోమ వారం సాయంత్రం పలువురు గ్రామస్తులు ఫీల్డ్ అసిస్టెంట్ రామారావును తొలగించాలని లేదా అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అతను ఫీల్డ్ అసిస్టెంటా?? లేక రాజకీయ పార్టీ కార్యకర్తన??..ఏదో ఒకటి త్వరగా తేల్చాలని లేనిపక్షంలో తాము కూసుమంచి మండల కేంద్రంలో






ఈ ఎన్నికలు ప్రారంభం కాకముందే వందలాదిమందితో కదిలి ఆందోళన చేస్తామని కూసుమంచి తహసిల్దార్, ఎంపీడీవో, ఏపీఓ లకు ఫిర్యాదు చేశారు. అధికారులు ఏం చర్య తీసుకుంటారో తెలుసుకున్న అనంతరం తురకగూడెం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వాస నీయ సమాచారం.

# గుండెపోటుతో వ్యక్తి మృతి...

**వేంసూరు సూర్య మేజన్ న్యూస్**



గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని భీమ వరంలో సోమవారం చోటుచేసు కుంది. వివరాలు ఇలా ఉన్నాయి... భీమవరం గ్రామానికి చెందిన వంట్ల రమేష్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. సోమవారం రమేష్ తండ్రి వెంకటేశ్వర రావు (70) గుండెపో టుతో మృతి చెందడంతో కుటు ంబంతోపాటు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి

# పోటీ నుండి తప్పుకోండి లేదంటే వేటు తప్పదు...

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. పంది వెంకటేశ్వరావు.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఈ నెల 17 న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రెబల్స్ బెడద తలనొప్పిగా మారింది. దీంతో పార్టీ ఆదేశాల ప్రకారం రెబల్స్ పైన చర్యలకు పావులు కదుపుతుంది. మండలంలో కొన్ని గ్రామపంచాయతీలలో రెబల్స్ అభ్యర్థులు పోటీలో నిలవగా వారిని ఉపసంహరించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆదేశించారు. అట్టి వారిపై మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు పైన చర్యలు కోసం నివేదికలు పంపినట్లు ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు సమయం ఇచ్చినా పార్టీ ఆదేశాలు దిక్కరించి పార్టీ వ్యతిరేక కలపాలు చేసున్నందున క్రమశిక్షణ చర్యలకు జిల్లా పార్టీ, రాష్ట్ర పార్టీకి తగు చర్యలకోసం నివేదిక పంపినట్లు వెంకటేశ్వరరావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# కొత్తపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా....

## -ప్రచారంలో దూసుకు పోతున్న కాంగ్రెస్ అభ్యర్థి జానకి శివయ్య.



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జానకి శివయ్య సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సహకారంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని, ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు.డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సహకారంతో గ్రామంలో ఎక్కువ మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపిస్తానని, గ్రామంలో సిమెంట్ రోడ్డు వీధిలైట్లు శానిటేషన్, డ్రైనేజీ సౌకర్యం, మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లో ఉంది కాబట్టి బట్టి విక్రమార్క ఆశీస్సులతో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తుంది ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా...

## - కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి గాయం రమేష్

**పెనుపల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఏమైల్యే డాక్టర్ రాగమయి దయానంద్,రాష్ట్ర నేత దయానంద్, ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని గాయం రమేష్ అన్నారు. మండలపాడు గ్రామ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గాయం రమేష్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మండలపాడు పంచాయతీ పరిధిలోని ఇంటింటికి తిరిగి ప్రచారంలో సర్పంచ్ గా గెలిపించి మండలపాడు గ్రామ పంచాయతీ సేవ చేసే భాగ్యం కలించాలని ప్రజలను కోరారు.

సిసి రోడ్లు, డ్రైనేజి లు ఇందిరమ్మ ఇండ్లు, మంచినీటి సదుపాయం వంటి అభివృద్ధి పనులు పరిస్కరిస్తామని, గ్రామంలోని పారిశుద్యం నిర్మూలించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మండలపాడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ ఎన్నికల్లో నిజాయితీకి, నిబద్ధతకు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గాయం రమేష్ కోరారు.





# పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయి...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-జిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ**
**-గ్రానైట్ రంగం నిలబడితే వేల కుటుంబాలకు జీవనోపాధి**
**-గ్రానైట్ పరిశ్రమల యాజమాన్యం వాతావరణం కాలుష్యం నివారణ జాగ్రతలు చేపట్టాలి**
**-ఖమ్మం ఇండస్ట్రియల్ కాలనీలోని గ్రానైట్ యూనిట్లను సందర్శించి సమస్యలు పరిశీలించి, అవసరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గ్రానైట్ రంగం నిలబడితే వేల కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని, త్వరలోనే పరిశ్రమ ప్రతినిధులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక ఖానాపురం లోని ఇండస్ట్రియల్ కాలనీ గ్రానైట్ పారిశ్రామిక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించి పరిశ్రమల స్థితిగతులను, పరిస్థితులను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిశీలించారు. పలు గ్రానైట్ యూనిట్లలో జరుగుతున్న ఉత్పత్తి, ప్రాసెసింగ్ పనులపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనిట్ నిర్వాహకులు, పారిశ్రామిక వేత్తలు, కార్మికులతో కలెక్టర్ సంభాషిస్తూ పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. విద్యుత్ ఛార్జీలు, ఎగుమతి సమస్యలు, మార్కెట్ డిమాండ్ తగ్గుదల, ముడి సామగ్రి రవాణా వ్యయాల పెరుగుదల వంటి పలు అంశాలపై కలెక్టర్ వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న గ్రానైట్ పరిశ్రమకు పునరుద్ధరణ మార్గాలు చూపించే దిశగా ప్రభుత్వం తరుపున అభివృద్ధికి ముందడుగు వేస్తున్నామన్నారు. పరిశ్రమల విస్తరింపు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, మౌళిక సదుపాయాలు, భద్రతా చర్యలను అవసరమైన సహకారం అందించడానికి జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. పరిశ్రమల్లో నైపుణ్య అభివృద్ధి, ఉత్పత్తి ప్రమాణాల మెరుగుదల, మార్కెటింగ్ అవకాశాల విస్తరణ వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రానైట్ పరిశ్రమ జిల్లాలో వేలాది మంది కుటుంబాల జీవన ఆధారమని, పరిశ్రమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారం అందించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. పరిశ్రమ బలోపేతం ద్వారా జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరిగి స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.ఖమ్మం అభివృద్ధి కోసం గ్రానైట్ పరిశ్రమల పురోగతి అత్యవసరమని, ఈ ప్రాంత యువతకు పారిశ్రామిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని మరింత విస్తరించడానికి ప్రతిష్టాత్మకంగా ప్రణాళికను రూపొందిస్తుందని తెలిపారు. చిన్న



స్థాయి పారిశ్రామిక సంస్థలు తమ వ్యాపారాలను ప్రారం భించి, నడిపించేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పిస్తూ అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని, గ్రానైట్ యాజమాన్యం వాతావరణం కాలుష్య నివారణకు ఆదేశాలను పాటిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా జాగ్రతలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలు శాఖ జనరల్ మేనేజర్ సీతారాం నాయక్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, టిజి ఐఐసి డిఈ స్మరత్ చంద్ర, జెఈ శివకుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు, అధికారులు, పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల సందర్భంగా సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వాణిజ్య సంస్థ, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఉపయోగిస్తున్న కార్యాలయ, విద్యా సంస్థల భవనంలో ఉన్న సిబ్బందికి, విద్యార్థులకు ఎన్నికల ముందు రోజు డిసెంబర్ 10న, అలాగే రెండవ దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో డిసెంబర్ 13న, మూడో దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో డిసెంబర్ 16న లోకల్ హాలిడే, ఎన్నికల రోజున ఎన్నికలు జరిగే ప్రాంతాలలో స్థానికంగా సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు.దుకాణ, వాణిజ్య సంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తాటిపూడి సర్పంచ్ అభ్యర్థి జవ్వాజి అశ్విని గెలుపు

**-నల్లేరు మీద నడకేలి**

**వైరా సూర్య ఆర్సి ః-**




తాడిపూడి గ్రామం సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జవాజి అశ్విని గెలుపు ఎన్నికలకు ముందే ఖాయమైనట్టుగా గ్రామస్తులు చెబుతున్నారు. యువతి, విద్యావంతురాలు సమస్యల పట్ల అవగాహన ఉన్న అశ్విని గెలుపు తథ్యమని మహిళలు యువకులు గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. విలేకరులతో సోమవారం నాగరాజు దంపతులు మాట్లాడుతూ, తమను గెలిపిస్తే తాటిపూడి గ్రామాన్ని జిల్లాలోనే మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. విలేకరులు నిర్వహించిన సర్వేలో కూడా అశ్విని సునయాసంగా గెలవడం కాయంగా తేలింది. నాగరాజు గ్రామంలో మంచి పేరుతో పాటు, అందరితో కలిసిపోయే మనస్తత్వం ఉన్న యువకుడిగా పేరుంది. అధికార పార్టీ ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ అనుచరుడిగా పేరు ఉండటంతో గ్రామానికి అధిక నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడని ప్రజలనుకుంటున్నారు.

# సిపిఐ అభ్యర్థి మందడపు రాణిని గెలిపించండి

**మధిర సూర్య రూరల్08-12- 2025**
మధిర మండల పరిధిలోని మల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని మందడపు రాణిని అఖండ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రజలను అభ్యర్థించారు. సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు , జిల్లా నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని మందడపు రాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో మల్లారం ఎంపీటీసీగా గ్రామ అభివృద్ధికి సిపిఐ జిల్లా నాయకులు అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరావు సేవలను కొనియాడారు. కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని గెలిస్తేనే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి భర్త అడుగుజాడల్లో నడుస్తూ సర్పంచ్ గా పోటీ చేస్తున్న మందడపు రాణి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి



సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ మండల నాయకులు కరివేద రాంబాబు మహిళా కాంగ్రెస్ మధిర మండల అధ్యక్షురాలు కరివే దుర్గ భవాని సిపిఐ జిల్లా నాయకులు తోట రామాంజనేయులు తాటి వెంకటేశ్వరావు ఎంగల ఆనందరావు బత్తినేని నీరజ సిపిఐ మధిర మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు, కొంగర రమేష్ నల్లమల శేఖర్ మచ్చ వెంకటేశ్వరరావు మడుపల్లి లక్ష్మణ్ పరుచూరి రామ్ ఇతర జిల్లా నాయకులు మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

**-ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**





గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి సూచించారు. కూసుమంచి మండలం సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్ వేసిన అభ్యర్థులతో ఎన్నికల నియమ నిబంధనలపై విజయరామ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్షణికావేశంతో గొడవలకు పోయి కేసుల పాలు కావద్దని సూచించారు. పోలింగ్ సమయంలో అనవసర ఘర్షణలకు దిగిన, ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ముందస్తు బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని గొడవలు సృష్టించే అవకాశం ఇవ్వద్దని పేర్కొన్నారు. ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు,భయబ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియేగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడానికి పోలీస్ శాఖ చేస్తున్న పటిష్టమైన చర్యలకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. ప్రదానంగా బెల్ట్ షాపులు మద్యం అమ్మకాలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఘర్షణ వాతావరణం పూర్తిగా నిర్మూలించేలా ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సిఐ సంజీవ్, ఎంపీడీఓ జాశ్వంత్ కుమార్, ఎస్సై నాగరాజు పాల్గొన్నారు.

## అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

- భద్రాచలం ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...
- పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..

11లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 09 డిసెంబర్ 2025

## బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాలు
# అభివృద్ధి చెందుతాయి

### మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి

- కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం
- స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి
- నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశా
- మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్చార్జ్ " వనమా"



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)**
బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందాయని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వర పిలుపునిచ్చారు. సోమవారం చుంచుపల్లి మండల పరిధిలోని నంద తండా అభ్యర్థి మాలోత్ బలరాం నాయక్ , అదేవిధంగా చుంచుపల్లి తండా మాలోతు రాజా గ్రామ పంచాయతీలో పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయం కోసం ఆయన విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ క్రమంలో మాజీ మంత్రి వనమా, వనమా రాఘవేంద్ర రావు లకు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. డప్పు మేళాలతో, డాన్సులు వేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల పొలిమేరల నుంచి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును, పార్టీ నాయకులను మేళ్ల తాళాలతో స్వాగతం పలుకుతూ గ్రామాల్లో మిగతా 8లో






## ఉత్తుత్తి..
# పొత్తులేనా?

### పొత్తు ధర్మం మరుస్తున్న నేతలు?

- నమ్మితే నట్టేట ముంచుతారా?
- అయోమయంలో అభ్యర్థులు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)**
స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం కలిసి నడుద్దామని పొత్తులు పెట్టుకున్న రాజకీయ పార్టీల నేతలు పొత్తు ధర్మం మరిచి ప్రత్యర్థులతో అంట కాగుతున్నారని తెలుస్తోంది.ఎన్నికల బరిలో రాజకీయ పార్టీలు పొత్తు పెట్టుకుంటే సర్పంచ్ అభ్యర్థికైనా వార్డు నెంబర్లకైనా ఒకే విధమైన సహాయ సహకారాలు అందించుకోవాలి కానీ చర్ల మండలంలో కొన్ని రాజకీయ పార్టీల నాయకులు పొత్తు ధర్మాన్ని మరిచి కేవలం సర్పంచ్ అభ్యర్థికే మా మద్దతు ఉంటుంది వార్డుల్లో మా వాళ్లే పోటీ చేస్తున్నారు.మీకెలా మద్దతు ఇస్తా మంటూ బాహాటంగానే అంటున్నట్లు సమాచారం.మండలంలో కీలకమైన మేజర్ పంచాయతీకి సర్పంచ్ పదవి కంటే ఉపసర్పంచ్ పదవికే వివిధ రాజకీయ పార్టీల నుండి ఎక్కువ మంది ఆశావాహులు ఉన్నారు.అత్యధిక మెజారిటీతో వార్డుల్లో గెలిచి ఉపసర్పంచ్ పదవి చేపట్టాలని కొన్ని వార్డుల్లో పోటీ మిగతా 8లో



## మోడల్ విలేజ్ కావాలంటే...
# ఓబిలినేనిని గద్దెనెక్కించండి

- మంత్రి సీతక్క సెల్ ఫోన్ లో హామీలు
- మా ఊరి ఆడబిడ్డను సర్పంచ్ గా గెలిపించండి
- హామీలన్నీ నెరవేరుస్తాం
- ప్రచారంలో సీతక్క తనయుడు సూర్యం భరోసా

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి సీతక్క పరోక్షంగా తన తనయుడు ద్వారా ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ ఎన్నికల ప్రచార ప్రక్రియలో భాగంగా నెల్లిపాక బంజర్ లో స్థానిక ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలో మిగతా 8లో

## పంచాయతీ ఎన్నికల ప్రక్రియను
# పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)**
పంచాయతీ ఎన్నికల సంపూర్ణ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన చంద్రుగొండ మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్.ఓలు, ఏఈఓలతో సమావేశమై ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను నియమ నిబంధనలకు అనుగుణంగా అమలు



చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు నిర్వహిస్తున్న రికార్డులను విపులంగా పరిశీలించిన మిగతా 8లో

## పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆయన, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది నుండి పోస్టల్ బ్యాలెట్ జారీ చేసే సమయంలో ఫారం–17, డ్యూటీ ఆర్డర్ కాపీని తప్పనిసరిగా పరిశీలించాలని, పోస్టల్ బ్యాలెట్ వెనుక రిటర్నింగ్ అధికారి సంతకం స్పష్టంగా ఉండాలని, అదే లేకపోతే ఆ ఓటు చెల్లదని స్పష్టం చేశారు.అదేవిధంగా బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలలో ఏర్పాటు చేయాల్సిన వసతులు, పోలింగ్ సిబ్బందికి అందించాల్సిన భోజన ఏర్పాట్లు, రూట్‌వారిగా మెటీరియల్ పంపిణీ, రవాణా ప్రణాళికలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచి ఎంపిక, తిరిగి బ్యాలెట్ బాక్సులు రిసెప్షన్ సెంటర్‌కు పంపిణీ చేసే దశల్లో అత్యంత జాగ్రత్తలు, భద్రతా చర్యలు పాటించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పరిస్థితిలో కలెక్టర్ వెంట ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సకిని అశ్విని గెలుపే మన లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే రేగా

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

స్థానిక ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, టిబిజికెఎస్ నాయకులు ఊకంటి ప్రభాకర్ రావు ప్రచారంలో దూకుడు పెంచారు.బి ఆర్ ఎస్ పార్టీ బలపర్చిన కూనవరం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సకిని అశ్విని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అశ్విని గెలుపు కోసం పి వి కాలనీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.కూనవరం పంచాయతీ మరింత అభివృద్ధి చెందాలంటే అశ్విని గెలుపు ద్వారానే సాధ్యమని ప్రతీ ఒక్కరూ అశ్విని నే గెలిపించాలని రేగా కోరారు.

## బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

(మొదటిపేజీ తరువాయి)

మీది వీధిన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు.రాబోయే ఎన్నికల్లో కల్వకుంట్ల చంద్రశేఖర రావును తిరిగి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశీర్వాదాలు తోనే తాను గ్రామపంచాయతీ సర్పంచ్ నుంచి మున్సిపల్ చైర్మన్ గా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని అలాగే రాష్ట్ర మంత్రిగా పనిచేశానని ఈ సందర్భంగా ఆయన గుర్తు



చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో తన హయాంలో ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. పట్టణంలోని ఏ బస్తీని, పల్లెల్లో ఏ వీధిని అడిగిన అభివృద్ధి విషయంలో తన పేరే చెబుతాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ గెలుపు తోనే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఈ పార్టీ నుంచి ఎన్నికల బరిలో దిగిన సర్పంచ్, వార్డ్ మెంబర్ల అభ్యర్థులు నిస్వార్థంగా పనిచేసేందుకు ముందుకు వచ్చారని, అలాంటి వారిని ఎన్నికల బరిలో నిలిపామని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వనమా జీబ్ లో నిలుచుని ప్రజలకు అభివాదం చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వనమా రాఘవేంద్ర రావు ప్రజలతో కలిసి డప్పు మేళాలతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, నాయకులు బట్టు మంజుల, నవతన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ విలేజ్ కావాలంటే... ఓబిలినేనిని గద్దెనెక్కించండి

(మొదటిపేజీ తరువాయి)

ఓబిలినేని శ్రీలత ఉన్నారు. మంత్రి సీతక్కకు శ్రీలత తండ్రి శివయ్య రెండు దశాబ్దాల పాటు సీతక్కకు ప్రధాన అనుచరుడుగా ములుగు జిల్లాలో సన్నిహితంతో ఉంటూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. తన కూతురుని అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర్ లో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంచుతానని చెప్పడంతోనే సీతక్క ప్రత్యక్షంగా, పరోక్షంగా అభివృద్ధి పనుల్లో సహాయ సహకారాలు అందజేస్తానని హామీనిచ్చారు. గ్రామ ప్రజలారా అభ్యర్థిని గెలిపించుకోండి మీ పంచాయతీ అభివృద్ధి నాకు వదిలేయండంటూ గ్రామ పెద్దలతో సెల్ ఫోన్ లో మంత్రి సీతక్క భరోసానిచ్చారు. బంజర గ్రామంలో అక్కిన శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ నివాసంలో బరిలో ఉన్న సర్పంచ్, పాలకవర్గం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పెద్దలకు సీతక్క అభివృద్ధిపై పలు హామీలివ్వడం జరిగింది. సర్పంచ్ గెలవగానే స్మశాన వాటికకు బీటీ రోడ్ నూతన పంచాయతీ భవన నిర్మాణం, తొలి విడతలో మంజూరు చేస్తానని, హామీనివ్వడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మోముల్లో హర్షం వ్యక్తమవుతోంది.

### మోడల్ విలేజ్ కావాలంటే.. ఓబిలినేనిని గద్దెనెక్కించండి : మంత్రి సీతక్క భరోసా





కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించిన మరుక్షణమే మీకు ఇచ్చిన హామీలతో పాటు, గ్రామ ప్రజల చిరకాల కోరిక నెల్లిపాక ప్రాథమిక ఉన్నత పాఠశాల 1948లో ఏర్పాటు చేయడం జరిగిందని అందరి జ్ఞాపకం కోసం ప్రాంతంలో జూనియర్ కళాశాల కానీ, బీసీ హాస్టల్ గాని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేయడంతో తప్పకుండా నెరవేరుస్తానని తెలియజేశారు. అంతేగాకుండా యువతకు కావలసిన క్రీడారంగంతోపాటు అనేక ప్రాధాన్యత కల్పిస్తానని ఆమె వాగ్దానం చేశారు.

### ప్రత్యర్థుల మాటలు నమ్మి మోసపోకండి మీ పంచాయతీ అభివృద్ధి చూసుకోండి :

మాటల గారడీ చేసే నాయకులు గ్రామాల్లోకి వస్తారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి సీతక్క తనయుడు దినసరి సూర్యం హితవు పలికారు. పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రత్యర్థుల మాయమాటలు నమ్మి ఓట్లు వేయొద్దని, మోస పోవద్దని, సూచించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజా సమస్యల పట్ల అంకిత భావంతో అభివృద్ధి విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, ఇచ్చిన హామీని నెరవేర్చి అంకిత భావంతో పని చేస్తామన్నారు. గెలుపు కాదు అత్యధిక మెజార్టీతోనే సర్పంచి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థిగా ఓబిలినేని శ్రీల గెలుపొందడం కాదు భారీ మెజార్టీ తోని గెలిపించుకోవాలని కోరారు. తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మీ గ్రామంలో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, పంచాయతీ నూతన భవ నిర్మాణం, పలు సంక్షేమ పథకాలకు తక్షణమే నిధులు మంజూరు చేయించి మా ఊరి ఆడబిడ్డగా మీ గ్రామ అభివృద్ధిని చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు అక్కిన శ్రీనివాస్, బిక్కసాని సత్యనారాయణ, బలరాం, భువన్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తుత్తి.. పొత్తులేనా?

(మొదటిపేజీ తరువాయి)

పోటీ చేస్తున్న అభ్యర్థులు ఉవ్విళ్ళూరుతున్నారు.అయితే వీరిని బలపరుస్తున్న ప్రధాన పార్టీల నాయకులు పొత్తు ధర్మం మరచి కొన్ని వార్డుల్లో ప్రత్యర్థులకు సపోర్టు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. మేజర్ పంచాయతీలోని 2, 8,14, 15 వార్డుల్లో ప్రత్యర్థి పార్టీ బలపరిచిన అభ్యర్థులకు లోపాయికారీగా సహకరిస్తూ క్రాస్ ఓటింగ్ చేసే దిశగా ప్రయత్నిస్తున్నారని వినికిడి.ఈ తెరవెనుక రాజకీయం ఆ వార్డుల్లో మెజారిటీ ఓట్లతో గెలిచి ఉప సర్పంచ్ పదవి చేపడదామనుకుంటున్న అభ్యర్థులను అయోమయంలో పడవేస్తుందనేది వాస్తవమని ప్రజలు చర్చించుకుంటున్నారు. పొత్తుపై ఆశలు పెట్టుకుంటే పుట్టి మునిగేటట్లుందని వాపోతున్న కొందరు అభ్యర్థులు గెలిచేందుకు తమకు తాముగా సొంత ప్రయత్నాలను మొదలు పెట్టారని తెలుస్తోంది.ఎన్నికల సమయంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ పార్టీలు పొత్తు పెట్టుకుని కూటమిగా ఏర్పడి గెలుపు కోసం ప్రయత్నించడం సర్వసాధారణం కానీ కేవలం ఒక్క సర్పంచ్ పదవికి మాత్రమే సాయం అందిస్తాం వార్డు నెంబర్లు మాకు సంబంధం లేదు మీ బాధలు మీరే పడండి అనడం పొత్తు ధర్మాన్ని ధిక్కరించడమేనని ఓటర్లు చర్చించుకుంటున్నారు. చర్ల మేజర్ పంచాయతీలోని వార్డుల్లో రాజకీయ సమీకరణాలు శర వేగంగా మారుతున్నాయి. ఏ అభ్యర్థి ఏ రాజకీయ పార్టీ సపోర్ట్ తీసుకుంటారో......ఓట్లు అడగడానికి ఏ రాజకీయ పార్టీ నాయకులతో వస్తారో తెలియక ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు.కొందరు నేతలు తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను పక్కకు పెట్టి స్వతంత్ర అభ్యర్థులకు కూడా సపోర్ట్ చేస్తున్నారని సమాచారం. పోలింగ్ 11వ తారీఖున జరగనుండగా ఈ రెండు రోజుల్లో ఇంకెన్ని చిత్ర విచిత్రాలు చూడవలసి వస్తుందోనని స్థానిక ప్రజలు నవ్వుకుంటున్నారు.

### నమ్మితే నట్టేట ముంచుతారా?

పలానా పార్టీ మద్దతు ఇస్తుందని నమ్మి నామినేషన్ వేస్తే నమ్ముకున్న నాయకులే ప్రత్యర్థులతో చేరి అభ్యర్థులను నట్టేట ముంచే పరిస్థితులు కనపడుతున్నాయి. అయితే ఈ తెరచాటు రాజకీయం కేవలం వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థుల వరకేనా




లేక పొత్తు ధర్మాన్ని పక్కన పెట్టి సర్పంచ్ అభ్యర్థులకు కూడా వెన్నుపోటు పొడుస్తారా అనేది వేచి చూడాల్సిన విషయం.కొన్ని వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తాము నమ్ముకున్న నేతలే ప్రత్యర్థులకు లోపాయికారిగా మద్దతు ఇస్తుండడంతో కక్కలేక మింగలేక ఉన్నారని సమాచారం.కాగా వార్డుల్లో ఓట్లు చెల్లాచెదురుగా ఉండడంతో ప్రచారానికి,ఓటర్లను కలవడానికి అభ్యర్థులకు చుక్కెదురవుతోంది. ఈ పరిస్థితి తెరచాటు రాజకీయానికి కలిసి వస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## ఇల్లందు ఏరియా యం.వి.టి.సి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
సింగరేణి ఇల్లందు ఏరియా లో 56వ వార్షిక భద్రత పక్షోత్సవాల ను యస్.ఓ.టు జి.యం డి. రామస్వామి, సేఫ్టీ అధికారి సి.ఆర్.బి. ప్రసాద్ రావు సమక్షంలో యం.వి.టి.సి. నందు సోమవారం నాడు ప్రారంభించారు. ముందుగా వి.జి. కోటి రెడ్డి కన్వీనర్ (యస్.ఓ.టు జి.యం, కొత్తగూడెం) వారు రక్షణ జెండా ఆవిష్కరించి, అధికారులు ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి మోడల్ రూమ్, లైబ్రరీ, యోగా రూమ్, గ్యాస్ రూమ్,అండర్ గ్రౌండ్ గ్యాల్లరీస్, తరగతి గదులు, రికార్డ్స్ తనికీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇతర కమిటీసభ్యులు వి.వెంకట రాజు, వి.వి. మధుకర్, యం.వి.టి.సి మేనేజర్ మహేశ్వర్ రావు, విజయ కుమార్, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలును కలసిన అక్కిరాజు గణేష్

**ఇల్లందు ఆర్ సీ,సూర్య (మేజర్ న్యూస్)**
రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ను మాజీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అక్కిరాజు గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గణేష్ వెంట జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతలపూడి శేఖర్ కూడా ఉన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తు పై మడకం కుమారి పోటీ

**అశ్వారావుపేట అర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )**



మండలంలోని నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మడకం కుమారి కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్నారు.గ్రామాభివృద్ధి పట్ల తనకున్న అంకితభావం, ప్రజాప్రేమతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మ డకం కుమారి సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుపై బరిలో నిలిచారు. సుదీర్ఘకాలంగా ప్రజా సేవలో ఉన్న ఆమె, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, శుద్ధజల సరఫరా, మహిళా శక్తీకరణ మరియు యువత ఉపాధి అవకాశాలపై దృష్టిపెట్టబోతున్నట్టు తెలిపారు.ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే సంకల్పం ఉందని ఆమె పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత భారీగా ఆమె ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటూ 'కత్తెర గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేసే సమయం వచ్చింది' అని పిలుపునిస్తున్నారు. మడకం కుమారి ప్రజలతో పాదయాత్రలు నిర్వహిస్తూ, ఇంటింటికీ తిరిగి తన అభిప్రాయాలను, అభివృద్ధి పథకాలను వివరిస్తున్నారు. ప్రజా విశ్వాసం, మహిళా సాధికారత, పారదర్శక పాలన అనే సందేశంతో ఆమె పోటీ రాజకీయ రంగంలో విశేష ఆసక్తిని రేకెత్తిస్తోంది.







## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి
- డీఎస్పీ రవీందర్ రెడ్డి

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**
స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఓటర్లు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు పోలీసులు నిత్యం రక్షణగా ఉంటారని సమితి సింగారం పంచాయతీలో ఆర్టీసీ డిపో,అశోక్ నగర్ మీదుగా సోమవారం డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. స్థానిక ఎన్నికలు పార్టీ రహితంగా ఉంటాయని..అలాగే ఓటర్లను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అంతే కాకుండా సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు పెట్టవద్దని..వ్యక్తిగత దూషణలు చేయవద్దన్నారు.కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్ల బయ్యారం సి ఐ లు నాగబాబు, అశోక్ రెడ్డి, వెంకటేశ్వరరావు, ఎస్సైలు నగేష్,శ్రావణ్,రంజిత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి విజయ దివాస్‌ను జయప్రదం చేయండి

- టిఆర్ఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి హరిప్రియ

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస)-**
భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు నేడు ఇల్లందు పట్టణంలో విజయ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బానోత్ హరిప్రియ హర్సింగ్ నాయక్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక ఘట్టమై, తెలంగాణ జాతిపిత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి ఆనాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన డిసెంబర్-9 వ తేదీన విజయ్-దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.నేటి విజయ్-దివాస్ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు ఉదయం 09:00 గం.ల వరకు జె.కె. కాలనీ వద్ద గల భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయానికి చేరుకావాలని కోరారు.ఉదయం 09:00 గం.లకు కొత్త బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి 09:30 కు జగదాంబ సెంటర్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం అనంతరం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పాలు పండ్ల పంపిణీ, జె కె కాలనీ వద్ద గల ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయం నందు ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పత్రికా విలేకరుల సమావేశం ఉంటుందని తెలిపారు.కావున



భారత రాష్ట్ర సమితి పార్టీ ఆదేశాల ప్రకారం పిలుపునిచ్చిన ఈ యొక్క కార్యక్రమాలకు ఇల్లందు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కీలక నేతలు, ప్రజాప్రతినిధులు, భారత రాష్ట్ర సమితి కుటుంబ సభ్యులు హాజరుకావాలని ఆమె కోరారు.

## ఎన్నికల బరిలో ఆకుల శ్రీను

- నారాయణపురం నుండి 8వ వార్డు సభ్యునిగా బరిలో నిలిచి పోటీకి సిద్ధం
- నామినేషన్ దాఖలు చేసిన నాటి నుండి హోరెత్తిన రాజకీయం
- గెలిచి ఉన్నత పదవి స్వీకరిస్తానంటున్న ఆకుల శ్రీను



**అశ్వారావుపేట అర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీ 8వ వార్డు సభ్యుని పదవికి ఆకుల శ్రీను బరిలోకి దిగారు. స్థానిక సమస్యలకు పరిష్కారం చూపిస్తూ, గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రజాబలంతో పోటీకి సిద్ధమైనట్లు ఆయన ప్రకటించారు.నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచే భారీ అంచనాలు మొదలయ్యాయి.ఆయన 8వ వార్డు సభ్యునిగా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించగానే యువత ఉత్సాహంతో, మహిళలు, పెద్దలు మీ వెంటనే మా ప్రయాణం అన్న రీతిలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. ముందుగా గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం అనుచరులు, అభిమానులతో కలిసి ఉత్సాహంగా ఎన్నికల బరిలో ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధి హామీలు, ప్రజా ఆశలుగ్రామంలో తాగునీరు, డ్రెయినేజ్, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల మెరుగుదలే తన ప్రాధాన్యమని ఆకుల శ్రీను పేర్కొన్నట్లు స్థానిక నేతలు తెలిపారు. వార్డు అభివృద్ధిలో భాగస్వామ్యంగా ఉండే అవకాశం దక్కినందుకు తాము ఆకుల శ్రీనుకు అండగా నిలుస్తామని గ్రామ ప్రజలు వెల ్లడించిన ట్లు సమాచారం.కుటుంబ సభ్యులు, స్థానిక నాయకుల హాజరునా మినేషన్ దాఖలు కార్యక్రమానికి ఆకుల శ్రీను కుటుంబ సభ్యులు,



యువత, మహిళలు, వివిధ వర్గాల నాయకులు హాజరై ఆయనకు సంఘీభావం తెలిపారు. రాబోయే రోజులలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసే దిశగా ప్రచార కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు ఆయన అనుచరులు తెలిపారు.

## మంత్రుల సహకారంతో పంచాయతీ అభివృద్ధి చేస్తా

- పంచాయతీ భవన నిర్మాణానికి సొంత స్థలం ఇస్తా
- ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి కృషి చేస్తా
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అజ్మీర మంగ్యా



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సహాయ సహకారాలతో పంచాయతీని అన్ని విధాల సమస్యలను పరిష్కరించి, పంచాయితీని రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని నంద తండా గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అజ్మీర్ మంగ్య అన్నారు. సోమవారం జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ కార్యకర్తగా పనిచేశానని, పదవిలో లేకపోయినా గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానని, పంచాయితీ భవన నిర్మాణానికి నా సొంత స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. రేషన్ షాపు ఏర్పాటుకు కృషి చేస్తానని, పంచాయతీలో డ్రైనేజీల వ్యవస్థను పునరుద్ధరిస్తానని అన్నారు. పంచాయతీలో ఆంజనేయస్వామి గుడి, ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి, గ్రంథాలయ నిర్మాణానికి కృషి చేస్తానని, పంచాయతీలో ఆర్థికంగా వెనుకబడిన 30 మంది మహిళలకు నా సొంత ఖర్చులతో ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేస్తానని, పంచాయతీలో పేదవారు చనిపోయిన వారిసభ్యులకు, కుటుంబ సభ్యులకు రూ5 వేలు ఆర్థిక సహాయం అందిస్తానన్నారు. ఈనెల 14న జరిగే పంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.



## పాత పాల్వంచలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ పూజ

- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**
పాత పాల్వంచ షిరిడి సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో గురుస్వామి పాశం నాసరయ్య,పార్వతీ దంపతుల ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు.సోమవారం సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం పూజారి బృందావనం నరసింహామూర్తి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాపడి పూజలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి యం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు.18సార్లు అయ్యప్ప మాల వేసి శబరిమలై వెళుతున్న గురు స్వామి పాశం నాశరయ్య దంపతులను కొత్వాల శాలువా పూలదండలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, జాలే జానకి రెడ్డి,ఎర్రంశెట్టి ముత్తయ్య,కొండం వెంకన్న,పైడిపల్లి మహేష్,పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ,శిరిడి సాయిబాబా దేవాలయం కమిటీ సభ్యులు ముత్యాల కోటేశ్వరరావు, కట్టు నరసింహారావు,పాశం నరసింహారావు,పాశం గోపాలరావు, కట్టా శ్రీను,బొందిల శేషగిరిరావు, మిర్యాల కమలాకర్,మసనం శరత్,వంగా రమేష్,కోసూరి కిరణ్, కరకుల సతీష్,మల్లెల నాగేందర్, కిలారి సుజాత తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల షెడ్యూల్ తో బిజీబిజీగా ఎమ్మెల్యే జారే

-సర్పంచ్,వార్డు ఎన్నికలపై దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే

**అశ్వరావుపేట ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**
అశ్వరావుపేట స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతపై దృష్టి సారించిన అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సోమవారం మండల వ్యాప్తంగా పర్యటించారు. ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి కార్యక్రమాలపై అభిప్రాయాలు సేకరించి, ప్రభుత్వ పథకాల అమలుపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని, పార్టీ అభిప్రాయాలు ఇంటింటికీ చేర్చాలని సూచించారు. ఎన్నికలలో బూత్ స్థాయిలో బలమైన వ్యవస్థను నిర్మించుకోవాలని, బలమైన ప్యానెల్‌తో ప్రజల ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి–సంక్షేమ కార్యక్రమాలే తమ ప్రధాన ఆయుధాలని, మోసపూరిత రాజకీయాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని వ్యాఖ్యానించారు.కార్యకర్తలు ఈ సందర్భంగా గ్రామాలకు నిధుల కేటాయింపు, రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. రూ 3 కోట్ల 75 లక్షలు నారాయణపురం గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాలకై కేటాయించి అభివృద్ధి పనులను పరుగులు పెట్టించామని కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే సర్పంచ్ వార్డ్ మెంబర్లను నారాయణపురం వాసులు గెలిపిస్తే మరింత అభివృద్ధి వారి ద్వారానే చేపిస్తానని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ప్రజలతో మమేకమవుతూ జిల్లా నాయకులు జూపల్లి రమేష్, మండల నాయకులు జూపల్లి ప్రమోద్ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు సూరానేనీ ఫణి నంద్రు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమితి సింగారంలో..దూసుకుపుతున్న టిడిపి

- ప్రచారంలో కాంగ్రెస్ కీలక నేత బ్రహ్మయ్య

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**
మణుగూరు మండలంలో సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బచ్చల భారతి ప్రచారంలో దూసుకుపోతోంది. ఇంకా ఒక్కరోజే ప్రచారం ఉండడంతో కీలకనేతలు రంగంలోకి దిగారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పినపాక నియోజకవర్గ కీలకనేత తుళ్లూరు బ్రహ్మయ్య బచ్చల భారతి గెలుపుకై ప్రచారం చేస్తున్నారు.సోమవారం ఆయనతో



పాటు మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి అనుచరులుగా ఉన్న గురిజాల గోపి కూడా భారతి గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఒక్కసారిగా సమితి సింగారం ప్రచారం



వేడెక్కింది. నియోజకవర్గ వ్యాప్తంగా పట్టున్న నేతగా..రాజకీయ చాణక్యునిగా పేరున్న బ్రహ్మయ్య బచ్చల భారతి గెలుపు కోసం ప్రచారంలో పాల్గొనడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

## నాయకుల ఆఫర్ లకు లొంగే ప్రసక్తే లేదు

- రాజకీయ నాయకులకు ఝలక్ ఇస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థులు
- నేతల ఆఫర్ లను సున్నితంగా తిరస్కరణ
- ఎన్నికల బరిలో ఉంటామని స్పష్టం చేస్తున్న స్వాతంత్ర అభ్యర్థులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ స్థానాలకు నామినేషన్ వేసిన స్వాతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్ లు వెనక్కు తీసుకోబోమని స్పష్టం చేస్తున్నారు.మండలంలో వివిధ పార్టీ ల నాయకులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు ఇండిపెండెంట్ గా నామినేషన్ వేసిన అభ్యర్థుల వద్దకు వెళ్లి వారిని బుజ్జగించేందుకు పావులు కదుపుతున్నారు. ఎన్నికల పోటీలో నుంచి తప్పుకుంటే వారికి ప్రత్యేకమైన ఆఫర్ లను ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు.సర్పంచ్ ఎన్నికల అనంతరం రానున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో ఎంపీటీసీగా గెలిపించుకొని ఎంపీపీ గా నియమిస్తామని చెబుతున్నారని స్వాతంత్ర అభ్యర్థులు పేర్కొంటున్నారు. తమతో సంప్రదింపులకు వచ్చిన నాయకులతో ఏకగ్రీవ ఎన్నికలకు తాము వ్యతిరేకమని,తమకు గ్రామ ప్రజల మద్దతు ఉందని,ఎన్నికల పోటీలో నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని తెలుపుతున్నారు.నాయకులు ఇచ్చే ఆఫర్ లను స్వాతంత్ర అభ్యర్థులు సున్నితంగా తిరస్కరిస్తున్నారు. తమను నమ్మి సహకరిస్తున్న ప్రజలకు,తమ గ్రామాలను అభివృద్ధి చెయ్యాలనే ఉద్దేశ్యంతోనే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థులు తెలుపుతున్నారు.



## రామానుజవరంలో బిఆర్ఎస్ ప్రచార హోరు

- ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ శ్రేణులు

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**
పల్లెల్లో స్థానిక ఎన్నికల హోరు పెరుగుతున్న క్రమంలో...రామానుజవరం పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ ప్రచార జోరును పెంచింది.మరో ఒక్కరోజే ప్రచారానికి అనుమతి ఉండడంతో గ్రామాల్లో ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది.అక్కి నరసింహారావు,లేళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన రామానుజవరం సర్పంచ్ అభ్యర్థి మండారి సంధ్య బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో పోశం నరసింహారావు, ముత్యంబాబు,అక్కి గురవయ్య, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి కోసం..ఉషారాణిని గెలిపించండి

- సాంబాయిగూడెంలో ఎమ్మెల్యే ప్రచారం

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

సాంబాయిగూడెం పంచాయతీ అభివృద్ధి చెందాలంటే..కాంగ్రెస్ పార్టీ మద్దతుతో..సీపీఐ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి చిడెం ఉషారాణిని అధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. ఉషారాణి యొక్క కత్తెర గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం సాంబాయిగూడెంలో సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. సర్పంచ్ తో ఓటు వార్డు సభ్యులను గెలిపించి సాంబాయిగూడెం ను మరింత అభివృద్ధి కోసం సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిడెం నాగేశ్వరరావు, ఆర్.మధుసూదన్ రెడ్డి, పులిగిళ్ళ రమేష్,అడపా వెంకటేశ్వరరావు, పిరినాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## కల్పన గెలుపుకై కాంగ్రెస్ నాయాకుల ఇంటింటి ప్రచారం

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సీపీఐ పార్టీ బలపర్చిన రామానుజవరం సర్పంచ్ అభ్యర్థి కలం కల్పన యొక్క ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆమెను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మిశెట్టి సాంబశివరావు, మండవ ప్రసాద్ ల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం మరో ఒక్కరోజే ఉండడంతో ప్రతీ ఒక్కరినీ కలిసి ఓట్లను అభ్యర్థిస్తున్నారు.అభివృద్ధి కోసం కలం కల్పన ను గెలిపించాలని కోరారు.

# అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

- భద్రాచలం ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...
- పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..

**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )**

గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు భద్రాచల బ్రిడ్జి పాయింటు వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి (స్టాటిక్ సర్వేలెయన్స్ టీం)ను సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చెక్పోస్టును తనిఖీ చేశారు.చెక్పోస్టు నందు అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాద్యతగా వ్యవహారించాలని అన్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై సతీష్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రచార జోరు పెంచిన చెన్న కేశవులు

**1వ వార్డులో బిఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం**

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని సమితి సింగారం పంచాయతీ 1వ వార్డు లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచార జోరు పెంచారు. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వీరపనేని చెన్నకేశవులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. 1వ వార్డు పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో కలిసిపోతూ ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తున్నారు.మీ యొక్క అమూల్యమైన ప్రతి ఓటు ఒకటవ వార్డు అభివృద్ధికి పునాదన... స్టూల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రచారంలో స్థానిక సీనియర్ నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు విస్తృతంగా హాజరై తమ మద్దతు ప్రకటించారు.

# పాల్వంచ విజయ నర్సింగ్ హోమ్‌లో శిశువు మృతి

- ఆసుపత్రి నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు...

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-**

పాల్వంచలోని విజయ నర్సింగ్ హోమ్‌లో శిశువు మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. గత నెల 26న జరిగిన ఈ ఘటనపై బాధిత కుటుంబం ఆసుపత్రి వైద్యురాలు, సిబ్బంది నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆరోపిస్తూ న్యాయం కోరుతోంది. బాధితురాలు గిరిజన మహిళ కావడంతో ఈ ఘటన స్థానికంగా మరింత చర్చనీయాంశమైంది.

### విచారణ అధికారిని చూసి వైద్యురాలి వెళ్లిపోవడం అనుమానాస్పదం

మీడియా కథనాల నేపథ్యంలో పాల్వంచ డిప్యూటీ డీఎం & ఎచ్‌ఓ డా. జయలక్ష్మి ఆసుపత్రికి విచారణకు వెళ్లగా, ఆమెను చూసిన వెంటనే ప్రధాన వైద్యురాలు ఆసుపత్రి ప్రాంగణాన్ని విడిచిపెట్టడం సందేహాలకు తావిచ్చింది. అదే సమయంలో, ముఖ్యమైన పేషెంట్ కేస్‌షీట్ ఆసుపత్రిలో లభించకపోవడం విచారణను మరింత సంక్లిష్టం చేసింది. అధికారులు కోరిన రికార్డులు, వివరాలను కూడా యాజమాన్యం అందించకపోవడం, సిబ్బంది తటపటాయించినట్టు వ్యవహరించడం విచారణకు ఆటంకం కలిగించింది.

### బాధితురాలిపై ఒత్తిడి...సీక్రెట్ వీడియోతో తప్పును




### కప్పిపుచ్చే ప్రయత్నమా?

బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం, ఆసుపత్రి సిబ్బంది ఒక లాయర్ తరహాలో బాధితురాలికి, “జరిగిపోయింది జరిగిపోయింది... బిడ్డ తిరిగి రాదు... మీ వాళ్లు అనవసరంగా గొడవ చేస్తున్నారు” అని కౌన్సెలింగ్ చేసినట్టు ఆరోపించారు. ఈ సంభాషణను రహస్యంగా వీడియో రికార్డ్ చేసి, దానిని “మా తప్పు లేదు” అని చూపించుకోవడానికి ఆసుపత్రి ఉపయోగిస్తున్నట్లు కుటుంబం ఆరోపిస్తోంది. రికార్డుల్లో తారుమార్లు... వైద్య విధానాల్లో తీవ్రమైన లోపాలు

### విచారణలో వెలుగులోకి వస్తున్న ప్రధాన అంశాలు:

ఆపరేషన్‌కు ముందు అవసరమైన పాథోగ్రామ్ వంటి కీలక పరీక్షలు చేయకపోవడం. ఘటన సమయంలో డ్యూటీ డాక్టర్లు అందుబాటులో లేకపోవడం..ఆసుపత్రి రికార్డుల్లో మార్పులు జరిగినట్లు అనుమానాలు..

విచారణ అధికారిని అడిగిన ప్రశ్నలకు సిబ్బంది స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోవడం ఈ పరిస్థితులన్నీ కలిపి చూస్తే, ఆసుపత్రి నిర్లక్ష్యం, రికార్డు



లోపాలు, అలాగే తప్పిదాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు ఉన్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి.

### అధికారుల పూర్తి నివేదిక కోసం ప్రజల ఎదురు చూపు

విచారణ అనంతరం “పూర్తి వివరాలు తర్వాత వెల్లడిస్తాం” అని తెలిపిన అధికారులు, ఇప్పటి వరకు సంఘటనపై తుది నివేదిక విడుదల చేయకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఆసుపత్రి డాక్టర్ భర్త ప్రెస్ మీట్ పెట్టడం ఘటనపై గందరగోళాన్ని మరింత పెంచింది. బాధిత కుటుంబం, స్థానిక నేతలు, గిరిజన సంఘాలు ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంను కోరుతున్నారు.



## ఎన్నికలు సజావుగా సాగేందుకు పార్టీ కార్యకర్తలు సహకరించాలి

**ఇల్లందు డిఎస్పి చంద్రబాను**

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
స్థానిక సంస్థల సర్పంచుల ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీల నేతలు సహకరించాలని ఇల్లందు డిఎస్పి చంద్రబాను సూచించారు.ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని ప్రజలు వివిధ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారం ముందు పోలీసుల దగ్గర వాహనాల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలు జరిగే 48 గంటల ముందు నుంచి ప్రచారం జరుపవద్దని చెప్పారు.144 సెక్షన్ అమలులో ఉండగా బెల్ట్ షాపులు మద్యం అమ్మోద్దన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ సత్యనారాయణ, స్థానిక ఎస్సై సోమేశ్వర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రజలకు సేవకున్ని అభివృద్ధికి శ్రామికున్ని కొనిసొత్తు నవీన్

- మాటలు చెప్పే నైజం నాది కాదు
- అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తా
- అబద్ధపు హామీలు ఇచ్చే నాయకున్ని నమ్మకండి

**అశ్వరావుపేట ఆర్ సి, సూర్య మేజర్ న్యూస్**
అశ్వరావుపేట మండలం గాండ్ల గూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కొనిసొత్తు నవీన్ కత్తెర గుర్తుపై బరిలో అధికార పార్టీ అభ్యర్థి పై గెలిచేది నేనే అంటూ ప్రజలే నా బలం కార్యకర్తలే నా మనోబలం అంటూ అభివృద్ధి నినాదంగా ఊరు అభివృద్ధి రూపురేఖలు మారుస్తానని ప్రజలకు సైతం హామీ ఇచ్చుకుంటూ తన ప్రయాణాన్ని సాగిస్తూ యుద్ధభూమిలో ఒక సైనికుడినని ఆ సైనికుడు ప్రజల ముందు తానే ఉండే తనకు కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకునే అవకాశం సర్పంచు రూపంలో తనను గెలిపించుకొని ఇస్తే ప్రతి ఇంటిలో పెద్ద కొడుకుల అక్కకు తమ్ముడిలా అన్నకు చెల్లెలా ముసలి అవ్వ తాతలకు మనవడిలా ఉంటానని గ్రామ అభివృద్ధి తనకు ప్రధానమని మాటలు చెప్పి పబ్బం గడుపుకునే తత్వం తనది కాదని చెప్పిందే చేస్తానని చేసేదే చెప్తానని ఎన్నికల బరిలో వాగ్దానం చేస్తూ యువతను ఆకర్షిస్తూ మహిళలను పెద్దలను అన్నదమ్ములుగా భావిస్తూ అక్క చెల్లెలుగా కలుపుతూ పోతూ ఎన్నికల బరిలో తనకంటూ ప్రత్యేక శైలిని నింపుకొనికొనిసొత్తు నవీన్ ముందుకు సాగుతున్నారు తన మాటల వాగ్దాటి కి ప్రత్యేకంగా ఓటర్లు ఆకర్షితమవుతూ తమకే పట్టం కడతారా అనే రీతిలో సొంత అడుగులు వేస్తూ అతని వెనుక తిరుగుతున్నారు అంటే ఆశ్చర్యపోయే అవసరం లేదు.

**అభివృద్ధి అంటే ఏంటో గాండ్లగూడానికి చూపిస్తా**

చిన్ననాటి నుండే సేవా కార్యక్రమాలలో చురుకుగా ఉండే నవీన్ సాధారణ కార్యకర్త నుండి బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ తీసుకొని అగ్ర నేతల నుండి మన్ననలు పొందుతూ అడుగడుగునా తన నిజాయితీ తనకు కొండంత బలంగా ఉంటుందని తన మంచితనమే తన ప్రత్యర్థికి చెమటలు పట్టిస్తుందని ప్రజాక్షేత్రంలో ప్రజల్లో తమకంటూ ఒక మంచి పేరు ఉందని ఆపేరే తన గెలుపు అంచులకు చేరవేస్తుందని గెలిచిన తర్వాత ఊరు రూపురేఖలు మార్చే శ్రామికుడిలా అనునిత్యం ప్రజల కోసం పోరాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజా ఎదుగుదలే తన ఎదుగుదలగా చూసుకుంటానని తనకంటూ ఏం అవసరం లేదని తను నన్ను నమ్మిన ప్రజలు తమకు ఓటేసిన అక్క చెల్లెలు అన్నతమ్ములు అవ్వ తాతలు తనకై అడుగులు వేసిన కార్యకర్తలు నమ్మకాన్ని నిలబెట్టేలా తను పరిపాలన కొనసాగుతుందని నవీన్ ఇచ్చే హామీల తో ప్రజలు మంత్రముగ్ధులవటమే కాకుండా తన వెంటే ఉన్నట్లుగా ఎన్నికల ప్రచారంలో స్వయంగా వారికి వారే పాల్గొంటూ అనంతరం తండాగా పిలవబడే గాండ్ల గూడెం గ్రామంలో ఎన్నికల వేడి వాడిగా సాగుతుంది ఏదేమైనా నవీన్ గెలుపు నల్లేరు మీద నడకేందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు



## ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని దేవల్ల గూడెం గ్రామ సమీపంలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అధికారులు సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా పరిమితికి మించి నగదు, మద్యం వంటివి తర లిస్తున్నారన్న అనుమానంతో ప్రతీ ఒక్క వాహనాన్ని నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీలో బృంద అధికారులు బాలస్వామి, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## గుండాల ఏకలవ్య విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శన

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
ఈనెల 3 నుండి 5 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ నిర్వహించిన 6వ జాతీయ ఈఎంఆర్ఎస్ కల్చరల్ ఫెస్ట్ కళా ఉత్సవ్ ఉద్భవ 2025 లో ఏకలవ్య గుండాల విద్యార్థులు సిహెచ్ సవిగ్నేశ్వర్, సాయి కీర్తి జాతీయ స్థాయిలో గ్రూప్ ఆర్కెస్ట్రా వాయిద్య, జానపద పాటల పోటీలలో వరుసగా మొదటి, మూడవ స్థానాలను సాధించారని గుండాల ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ నితిన్ తెలిపారు. తెలంగాణ ఈఎంఆర్ఎస్ మొత్తం ఛాంపియన్‌గా నిలిచిందని, కేంద్ర గిరిజన మంత్రిత్వ, ఎన్ ఈ ఎస్ టి ఎస్ కమిషనర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ గిరిజన మంత్రిత్వ, ఎన్ ఈ ఎస్ టి ఎస్ జాయింట్ కమిషనర్ విజేతలకు ట్రోఫీలు, మెరిట్ సర్టిఫికెట్‌లను అందజేశారని అన్నారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ నితిన్ సిబ్బంది ఘన స్వాగతం పలికి అభినందించారు. ముంబైలోని ప్రతిష్టాత్మక విజిలింగ్ వుడ్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌కు ఇటీవల సిబిఎస్ఇ నిర్వహించిన ఎక్స్‌పోజర్ విజిట్ సందర్భంగా, పాఠశాల స్థాయిలో చిత్రనిర్మాణం, నాటకాలు ఇతర కళలను అమలు చేయడం గురించి, చిన్నప్పటి నుండే నాటకం, సృజనాత్మక రచన, దుస్తుల రూపకల్పన, గానం, వాయిద్య సంగీతం వంటి నైపుణ్యాలను పెంపొందించడం ఈ రంగాలలో కెరీర్ అవకాశాల గురించి వివరణాత్మక సమాచారాన్ని పొందారని అన్నారు. ఈ చొరవ గిరిజన పిల్లలలో దాగి ఉన్న కళాత్మక ప్రతిభకు ఒక వేదికను అందిస్తుందని, విద్యతో పాటు నైపుణ్య ఆధారిత





కార్యకలాపాలను ప్రోత్సహిస్తుందన్నారు.

## శ్యామల గోపాలన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్నిస్ పోటీలు...

- క్రీడలతో మరో అడుగు వేస్తున్న శ్యామల గోపాలం చైర్మన్..

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**
పట్టణ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియంలో ఆదివారం శ్యామల గోపాలన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెన్నిస్ పోటీలను శ్యామల గోపాలన్ ట్రస్ట్ చైర్మన్ , ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్ అధినేత నల్ల సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్ల సురేష్ రెడ్డి మాట్లాడుతూ శ్యామల గోపాలన్ జన్మదిన వేడుకల్లో భాగంగా మా ట్రస్టు ద్వారా టెన్నిస్ పోటీలను నిర్వహించడం తమకు చాలా సంతోషంగా ఉంది. ఈ పోటీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా , విజయవాడ, గుంటూరు టెన్నిస్ క్రీడాకారులు పాల్గొనడం ఆనందదాయకమన్నారు. పాల్వంచ పేరు క్రీడల ద్వారా ప్రపంచంలో చూపుటకై ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ మ్యాచ్ ను పాల్వంచ లో ఏర్పాటు చేయడంలో మా ట్రస్ట్ ద్వారా నావంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఏటీపీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ టెన్నిస్ రంగంలో పాల్వంచను ప్రపంచానికి పరిచయం చేస్తానని తెలిపిన నల్ల సురేష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడా మైదానాలకు అలవాటు చేయాలని సూచించారు. అండర్ 10,12,14 విజేతలకు బాలురుల విభాగంలో విన్నర్ విహార్ (గుంటూరు), రన్నర్ యువన్ సాయి (భద్రాద్రి) , అరిన్ (ఖమ్మం),రిషి(ఖమ్మం), రిషి ,ఆర్యన్. బాలికల విభాగంలో ప్రీతి ప్రజ్వల్ (విన్నర్)భద్రాద్రి), శాన్వి (రన్నర్)ఖమ్మం), ప్రీతి ప్రజ్వల్ (భద్రాద్రి)విన్నర్ , భాను శ్రీ (రన్నర్)భద్రాద్రి , అండర్ 14, భాను శ్రీ (భద్రాద్రి), ప్రవస్తి (రన్నర్)భద్రాద్రి నల్ల సురేష్ రెడ్డి చేతుల



మీదుగా బహుమతులు అందించడం జరిగింది. ఎంత గొప్పది కార్యక్రమాన్ని మా ఏటిపి సభ్యులకు మరియు కోచ్ డానియల్ రాంబాబు కు ధన్యవాదాలు తెలిపారు.

# తోట దీపకల విజయాన్ని కాంక్షిస్తూ మాటూరు పేటలో ప్రచారం

## కొణిదెల నాగబాబు సతీమణి పద్మజ

**-గ్రామ సర్పంచ్ గా గెలిపించండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను తోట దీపకల**

మధిర సూర్య రూరల్ 08- 12- 2025



మధిర మండలం మాటూరుపేట జనసేన పార్టీ బిజెపి బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన, సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి తోట దీపకల ,ను గెలిపించాలని కోరుతూ మాటూరు పేటలో కొణిదెల నాగబాబు సతీమణి పద్మజ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు జరగబోవు పంచాయతీ ఎన్నికల్లో మన జనసేన పార్టీ అభ్యర్థి తోట దీపకాలను గెలిపించి కానుకగా అందిస్తే మాటూరుపేట గ్రామాన్ని మోడ్రన్ గ్రామంగా తెలంగాణ స్టేట్ లోనే అత్యంత మెరుగైన గ్రామంగా తీర్చిదిద్దామని వారు తెలియజేసినారు జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ మాటూరుపేట గ్రామ జనసేన పార్టీ బిజెపి బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తోట దీపక ప్రజలకు మంచి చేయాలని ముందుకు వచ్చారని తెలియజేసినారు అనంతరం. దీపికల మాట్లాడుతూ. సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే మాటూరు పేట అభివృద్ధికై ముందుకు నడుస్తానని జనసేన ఆశయాలతో ప్రజలకు చేదోడువాడగా ఉంటానని అనునిత్యం ప్రజల్లో ఉంటానని గ్రామంలో ఉన్న అనేక డ్రైనేజీ సమస్యలే కానీ అన్ని సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్ , మండల నాయకులు భద్ర రామకృష్ణ , మాటూరు పేట జనసేన పార్టీ, యువజన నాయకులు తోట వంశీ, తోట వెంకటేష్ ,తాటి కొండలు, అన్నం గోపాల్ ,తోట మణికంఠ, విష్ణు, రవి, చక్రాల వెంకటేశ్వర్లు ,చక్రాల పాపయ్య, ప్రవీణ్ తోట ఉమా కంచల కుమారి, పంతంగి నాగలక్ష్మి, తాటికొండ వెంకటేశ్వర్లు, గడ్డం కోటేశ్వరరావు, తోట రామారావు, తోట రమేష్ , బిఆర్ఎస్ ,బిజెపి ,నాయకులు రావూరి శివ నాగ కుమారి, రావూరి శ్రీనివాసరావు ,గడ్డం శ్రీహరి, మరియు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి... కుటుంబరావు

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



ప్రజా సమస్యలపై గత ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తూ పరిష్కారంచేస్తున్న నన్ను గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచారం చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి చెరుకుమల కుటుంబరావు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మండలంలోని చిన్న మునుగల గ్రామానికి చెందిన చెరుకు మల్ల కుటుంబరావు విద్యావంతులు. గత కొన్ని వేల క్రితం ఉపాధ్యాయుల వృత్తితో కొనసాగి ఎంతోమంది యువతి యువకులను,విద్యార్థులను విద్యాబోధన నేర్పి ఉన్నతమైన స్థానానికి ఎదిగే విధంగా తనవంతు కృషి చేస్తున్నానని టిఆర్ఎస్ సిపిఐ ఎంఎల్ బలపర్చిన తనను ఆదరించాలని తనకు కేటాయించిన"ఉంగరం"గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సోమవారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు ఉన్నాయని అవి పరిష్కారం కొరకు తనను సర్పంచ్ గా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మధిర నియోజకవర్గంలో ఎక్కువ సర్పంచ్ స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయం

మధిర సూర్య రూరల్



అల్లినగరం వంగవీడు గ్రామ ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు మధిర మండలంలోని అల్లినగరం వంగవీడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ పంచాయతీ సర్పంచులను అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు గాను స్థానిక నాయకులను కలిసి వారి గెలుపు కొరకు తగు సూచనలు ఇచ్చిన ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు గారు.. వారితో పాటుగా ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు ముఖ్య నాయకులు మండల నాయకులు మధిర పట్టణ నాయకులు పాల్గొన్నారు

# నోటీసులు పంపడంపై విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలి

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...



జిల్లా కేంద్రం ఖమ్మంకు సమీపంలోని రఘునాథపాలెం మండలంలో గల పువ్వాడ ఉదయ నగర్ లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళకు వందనపు రత్నకుమారి అనే మహిళ ఇది ప్రభుత్వ భూమి కాదని ఇది ప్రైవేట్ భూమి గా కోరుకుంటూ ఆ ఇళ్లను పొందిన లబ్ధిదారులకు ఆమె నోటీసులు పంపడంపై విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతూ సోమవారం లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. కోయచిలక సర్వే నెంబరు 192 ( 1 ) లో జోగు భాగ్యమ్మ , బత్తుల సుభద్ర , ఓర్సు రంగమ్మ ,కాస బోయిన అలివేలు మంగమ్మ , బత్తుల నాగేంద్ర , చీమల నీలా లు ఇంది రమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా ఇందులో ఓర్సు రంగమ్మ , కాస బోయిన అలివేలు మంగమ్మ , బత్తుల నాగేంద్ర లకు , దశాబ్దం క్రితమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా జోగు భాగ్యమ్మ , బత్తుల సుభద్ర , చీమల నీలా లకు రెండో విడతలో ఇల్లు ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారని కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో లబ్ధిదారులు పేర్కొన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను ...ప్రభుత్వం పూర్తి సర్వే నిర్వహించి , ఈ భూమి ప్రభుత్వానిదే అని నిర్ధారించుకున్న అనంతరమే ప్లాట్లు చేసి , తామ కు ఇచ్చిన తర్వాతనే తాము ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసుకుని , జీవిస్తున్నట్లు వారు తెలిపారు. ఇదిలా ఉండగా వందనపు రత్నకుమారి తనకు చెందిన స్థలంలో మీరు ఇల్లు కట్టుకున్నారని కోరుకుంటూ నోటీసులు పంపిందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో ఆమెకు 150 గజాల స్థలం ప్రభుత్వ భూమిలోనే ఉందని , ఇక్కడ ఆమె ఇల్లు కట్టుకోకుండానే ఇంటి నెంబర్ ను సంపాదించుకుందని , జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో లబ్ధిదారులు జోగు భాగ్యమ్మ, బత్తుల సుభద్ర , ఓర్సు రంగమ్మ , కాస బోయిన అలివేలు మంగమ్మ , బత్తుల నాగేంద్ర , చీమల నీలా ఆరోపించారు. ఆమె అన్ని విధాల అనర్హురాలని , ఆమెకు కేటాయించిన ఇంటి నెంబర్ రద్దు చేయాలని, దీనిపై సమగ్ర విచారణ చేయించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ దే.: ఆర్జేసి కృష్ణ

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



తండాలను గ్రామ పంచాయతీ లు గా చేసిన ఘనత కేసీఆర్ దే నని, రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీలిపించి గ్రామాల అభివృద్ధి కి సహకరించాలని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కోరారు.రఘునాథ పాలెం మండల పరిధిలోని బద్యా తండా,పరికలబోడు తండా , ఈర్లపుడి,పంగిడి,కెవి బంజర తదితర గ్రామాల్లో పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థులు గా పోటీ చేస్తున్న పెంట్యా,బద్రు,అనసుర్య, సోలీ,సరిత ల విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ మండల అధ్యక్షులు వీరు నాయక్ తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో కృష్ణ మట్లాడుతూ గ్రామాలలో బిఆర్ ఎస్ హయాంలో రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా ఏమి జరగలేదన్నారు.ఆనాడు గ్రామాల్లో సీసీ రోడ్లు,మిషన్ భగీరథ ద్వారా మంచినీరు, పల్లె ప్రకృతి, రైతు వేదికలు, స్మశాన వాటికలు తో పాటు కోట్లాది రూపాయలు వెచ్చించి ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు.మండలంలోని గ్రామాలు మరింత అభివృద్ధి చెందేందుకు బిఆర్ఎస్ మద్దతు ప్రకటించిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు.అనంతరం ఈర్లపూడి గ్రామంలో మాజీ ఎం.ఎల్. ఏ.మదన్ లాల్ వదిన బానోత్ కళావతి ని కలిసి ఎన్నికల పై చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవి,మనోహర్ రెడ్డి రవిప్రకాష్,జాన,సంజీవరావు, చిన,రవి,రాజా,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం..













కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

గ్రామాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కి చెందిన అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీకి చెందిన బోడియ తండా గ్రామంలో వాంకుడోత్ బాలాజీ నాయక్ (కత్తెర) గుర్తు కొత్తకాచరం గ్రామానికి చెందిన మోదుగు (తేలూరి) ప్రవంతి(బ్యాట్) రామనరసయ్య గ్రామానికి చెందిన సిపిఐ బిజెపి పార్టీ ల తో పాటు వడ్డెర సంఘం పార్టీకి చెందిన నాయకులు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ చెందిన సర్పంచ్ అభ్యర్థి ఆంగోతు కిరణ్(ఉంగరం),ఉప్పల చిలక గ్రామానికి చెందిన భూక్యసౌందర్య (కత్తెర),సాల బంజర గ్రామానికి చెందిన కుసుమవెంకటేశ్వర్లు( ఉంగరం)అంజనాపురం గ్రామానికి చెందిన అంబడిపూడి కమల (ఉంగరం) గద్దలగూడెం గ్రామానికి చెందిన భుక్య సునీత(కత్తెర) తమ పోటీ చేస్తున్న గుర్తులపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయా గ్రామాలలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, పెండింగ్ లో ఉన్న



వితంతువు వృద్ధాప్య వికలాంగుల,ఒంటరి మహిళ పెన్షన్లను మంజూరు చేసేందుకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో న్యాయం జరుగుతుందని గ్రామ ప్రజలకు హామీలుస్తూ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 09 డిసెంబర్ 2025

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం

-టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, పత్రిక కు అనుబంధ కాదు
-గత రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు
-త్వరలో నూతన రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు
-వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య



ఖమ్మం (సూర్య బ్యూరో):
అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హోటల్‌లో సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేసేందుకు, సంఘం తమదే అన్నట్లుగా కొందరు మాజీ నాయకులు చేస్తున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్‌లోని వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘం బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు. జర్నలిస్టుల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఐఎఫ్‌డబ్ల్యూజే నిరంతరం పోరాడుతోందని అన్నారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పూర్తిగా జర్నలిస్టుల సంక్షేమం కోసమేనని మామిడి సోమయ్య మరోసారి స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ పార్టీ ప్రభావం లేకుండా, పూర్తిస్థాయి స్వతంత్రతతో టీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందని చెప్పారు. గతంలో కొందరు సంఘం పేరును దుర్వినియోగం చేసి వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు యత్నించారని విమర్శించారు. ఇకపై అలాంటి వాటికి తావులేకుండా క్రమశిక్షణాత్మక విధానాలతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంతో పాటు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, వేతన భద్రత, వృద్ధాప్య పెన్షన్, అక్రిడిటేషన్ విధానాల్లో పారదర్శకత వంటి అంశాలపై కూడా ప్రభుత్వ స్థాయిలో సమగ్ర పోరాటం చేపడతామని తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు వివిధ దశల్లో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లా జర్నలిస్టులు సంఘ పునర్నిర్మాణంలో చురుకుగా పాల్గొని బలమైన కమిటీ నిర్మాణానికి సహకరి ంచాలని ఆయన పిలుపు నిచ్చారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లా కమిటీల్లో



యువ జర్నలిస్టు లకు సము చిత ప్రాధాన్యం ఇస్తామని, అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల సలహాలు, మార్గదర్శకత్వంతోనే సంఘాన్ని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం చిన్న పెద్ద పత్రికలతో పాటు అందరూ జర్నలిస్టులు తమతో కలిసి రావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ లక్ష్యాలను స్వాగతిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం తీసుకునే ప్రతి పోరాటంలోభాగస్వాములుగా ఉంటామని స్పష్టం చేశారు. సమావేశం చివర్లో సమిష్టి ఉద్యమంతోనే జర్నలిస్టుల హక్కులను సాధించగలమని నినాదాలు చేస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్‌గా టీ. సంతోష్ చక్రవర్తి, కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్‌లను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు చేసినట్లు, త్వరలో కొత్త రాష్ట్ర కమిటీతో పాటు అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం సత్తుపల్లి కి చెందిన సీనియర్ రిపోర్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ మృతికి సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, సూర్యాపేట కమిటీ బాధ్యులు పాల్వాయి జానయ్య, సీనియర్ జర్నలిస్టులు రఘురాం, సాదిక్ పాషా, న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పల్లెల్లో ఎన్నికల హోరు..

-రఘునాథపాలెం మండల గ్రామాల్లో కాంగ్రెస్ జోరు, -జై తుమ్మల జై యుగంధర్ అన్న..

రఘునాథపాలెం-సూర్య (మేజర్ న్యూస్)
నేడు పంగిడి పరిధి బంజారా గ్రామాలలో ఇంచార్జీ బాధ్యతలతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ.. అభ్యర్థులను ముందుండి నడిపి స్తున్న కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు .. కాంగ్రెస్ శ్రేణుల హుషారైన ప్రచారంతో కోలాహలంగా ఎన్నికల వాతావరణం



# తిరుమలాయపాలెంలో కాంగ్రెస్ జోష్ ప్రచారంలో దూసుకెళ్తున్న అభ్యర్థులు

– గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ కాంగ్రెస్, ఎం.ఎల్ నేతల సంయుక్త బలం
– అభివృద్ధిని నమ్మి ఓటు వేయాలని ప్రజలకు పిలుపు







తిరుమలాయపాలెం :సూర్య (మేజర్ న్యూస్)
ఈ నెల 14వ తేదీన జరగనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల వేళ తిరువ ులాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ, ఎం.ఎల్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మురళి రెడ్డి ఆధ్వర్యంలో అభ్యర్థులు ప్రజల్లో విస్తృతంగా మమేకమ వుతున్నారు. కాకరవాయి గ్రామ అభ్యర్థి కట్టకూరి శ్రీనివాస్ రెడ్డి, రాజారం అభ్యర్థి మందుల అరుణ, కేశవాపురం అభ్యర్థి కందుకూరి వెంకటేశ్వర్లు, బాలాజీనగర్ తండా అభ్యర్థి రమావత్ రమణ ఈ నలుగురూ గెలుపు సంకేతాలతో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేస్తూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండేళ్లలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఇందిరమ్మ ఇళ్లు, మౌలిక వసతులు వంటి రంగాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించి ఓటు వేయాలని నేతలు కోరారు. అధికార పార్టీకి మరింత బలం చేకూరితే ప్రాంతీయ అభివృద్ధి ఇంకా వేగంగా సాగుతుందని ప్రజలకు వివరించారు. పాలేరు నియోజకవర్గానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో నిధులు సమకూరి తిరుమలాయపాలెం మండలంలో అన్ని వర్గాల కోసం సుస్థిర అభివృద్ధి జరిగిందని నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఇన్‌చార్జులు మియా భాయ్, తాళ్లూరి రాము, ఇమామ్, తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం...

-జోరుగా ప్రచారం చేస్తున్న అభ్యర్థులు





కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)
గత 17 గా పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ పాలకులు చేసిన అభివృద్ధి తప్ప ఈ రెండున్నర ఏళ్ల సమయంలోకాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదని బిఆర్ఎస్ పార్టీ చెందిన అభ్యర్థి బాహటా పద్మ అంజనాపురం గ్రామానికి చెందిన బుర్రి సిల్వరాజ్ లు గ్రామాలలో ప్రచారం చేస్తూ తమను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. సోమవారం ఆయా గ్రామాలలో ప్రచారం చేస్తూ టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ చెప్పిన ఆ మీదే కాకుండా ప్రజలకు ఉపయోగపడే హామీలను అమలు చేస్తూ పది సంవత్సరాలు కాలం పాటు పరిపాలించారని అన్నారు. గద్దలగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కి బాహట పద్మవతి (ఉంగరం)గుర్తు. గతంలో సర్పంచి చేసిన అనుభవం ఉందని,గ్రామ అభివృద్ధి ఆమెతోనే సాధ్యమవుతుందని ఆలోచించిన సిపిఎం పార్టీ బలపరిచారని తన ఉంగరం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. అంజనాపురం గ్రామానికి చెందిన బుర్రి సిల్వరాజ్ తన కత్తెర గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

## నేడు అయ్యప్ప స్వామికి సప్త నదుల జనాలతో అభిషేకం

**శ్రీ ధర్మ శాస్తా ఆలయ ప్రధాన కార్య దర్శీ కృష్ణమూర్తి**

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**

18 మెట్లతో వెలసి అపర శబరి మలగా పేరు గాంచిన కొత్తగూడెం లోని రైటర్ బస్తీలో గల ధర్మశాస్తాఆలయంలో లోక కళ్యాణనార్ధం మంగళవారం అయ్యప్పస్వామికి సప్త పుణ్య నదుల జలాలతో అభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన కార్య దర్శీ కృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ స్వామివారికి గంగా, గోదావరి, కృష్ణా, పెన్నా, పంబా, శబరి, ప్రాణహిత, సముద్ర జలముతో జలాభిషేకం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షా పరులు, శివ దీక్షా పరులు, భవాని మాతా దీక్షా పరులు, ఆంజనేయ స్వామి దీక్షా పరులు, భక్తులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల రమేష్ మృతి

**- నివాళులర్పించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**లక్ష్మిదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని, శేషగిరినగర్ కు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు సోమవరం రమేష్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగించాలి. డి.ఎస్.పి.

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**

టేకులపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఇల్లందు డీఎస్ పి.ఎన్. చంద్రబాను, టేకులపల్లి సీఐ. బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్ ఐ . పి. శ్రీనివాస్ రెడ్డి లు రాజకీయ నాయకులకు సోమవారం తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ,అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలనన్నారు. ఎన్నికల కోడ్, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, సంపత్ నగర్ లో తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వివిధ పార్టీల నాయకులు,ముఖ్య కార్యకర్తలతో మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. గ్రామీణ స్థాయి నుండి ,మండల స్థాయి వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.పోలీసుల సూచనలు పాటిస్తూ, ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. సమస్యాత్మక అంశాలపై పోలీసులు నిఘా ఉంచారని, అందరూ బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలు పార్టీల స్థానిక నాయకులు పాల్గొన్నారు.






## సింగరేణి సంస్థలలో బొగ్గు ఉత్పత్తి కార్మికులకు శిక్షణా తరగతులు

**–అఖిల్ భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్**

**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్)**

అఖిల్ భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్, సీఎంపీఎఫ్, కోల్ ఇండియా–సింగరేణి సంస్థల్లోని కార్మికుల సంక్షేమం, భద్రత, భవిష్యత్ అవకాశాలు తదితర అంశాలపై మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. ఈ శిక్షణా కార్యక్రమాలు 2025 డిసెంబర్ 6 నుండి 8 వరకు బి ఎం ఎస్ జాతీయ నాయకులు కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి మార్గదర్శకంలో డాక్టర్ హెగ్డే వార్ స్మృతి భవన్ నాగపూర్ లో జరిగాయి. ఈ శిక్షణా తరగతుల్లో నాగపూర్ డిప్యూటీ సి ఎల్ సీ శోభ మరియు రిటైర్డ్ సి ఎం పీ ఎఫ్ జాతీయ కమిషనర్ బాలకృష్ణ పాండే, రిటైర్డ్ కోల్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున ప్రసాద్, బీసీ జాతీయ కమిషన్ చైర్మన్ హంసరాజు గంగరాజు తదితరులు ఫ్యాకల్టీగా పాల్గొని కార్మికులకు అవసరమైన అనేక ముఖ్య విషయాలను వివరించారు.దేశవ్యాప్తంగా కోల్ ఇండియా మరియు సింగరేణి ప్రాంతాల నుండి ఏబీకేఎంఎస్ బిఎంఎస్ పదాధికారులు, అనుబంధ యూనియన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వెల్ఫేర్–సేఫ్టీ– జె బి సి సి ఐ స్టాండింగ్ కమిటీ మరియు ఇతర బోర్డుల సభ్యులు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు.కొత్త లేబర్ కోడ్స్ అమలుతో ఇప్పటి వరకు కనీస హక్కులకు దూరమైన చాలా మంది కార్మికులకు ప్రయోజనాలు చేరనున్నాయని ఫ్యాకల్టీ సభ్యులు పేర్కొన్నారు. కమ్యూనిస్టు సంఘాలు రాజకీయ కారణాల వల్లనే లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ కార్మికుల్లో అనవసర భయాందోళన కలిగించడం దురదృష్టకరమని తెలిపారు.కొత్త చట్టాల ప్రకారం కార్మికులు రోజుకు 8 గంటలు, వారానికి 48 గంటలు మాత్రమే పని చేయాలి,ఇంటి నుండి డ్యూటీకి బయలుదేరిన సమయం నుంచి తిరిగి ఇంటికి చేరుకునే వరకు జరిగే ప్రమాదం కూడా ఆన్–డ్యూటీ ప్రమాదంగా పరిగణించబడుతుందని స్పష్టం చేశారు.దేశంలోని సంఘటిత మరియు అసంఘటిత రంగాలలోని కార్మికులకు లేబర్ కోడ్స్ ద్వారా లాభాలు చేకూరుతుందని వారు అభిప్రాయపడ్డారు. సి.ఎం.పి.ఎఫ్ మరియు ఇతర పెన్షన్–సామాజిక భద్రతా అంశాలపై కూడా కార్మిక నాయకులకు అవగాహన కల్పించేలా ప్రత్యేక చర్చలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్, టీఎస్ పవన్ కుమార్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు యాదగిరి, సత్తయ్య, వై. సారంగపాణి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతడి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి తరలిస్తున్నముఠా అరెస్ట్

- **పోలీసులను అభినందించిన భద్రాచలం ఏ ఎస్పి.. సీఐ నాగరాజు ..**

**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్):-**

ఆదివారం సాయంత్రం భద్రాచలం ఎస్సై సతీష్ తన సిబ్బందితో కూనవరం రోడ్ లోని వీరభద్ర ఫంక్షన్ హాల్ వద్దా వాహనాలు తనిఖీలు నిర్వహించుచుండగా చింతూరు మండలం మోతుగూడెం సుకుమామిడి నుండి భద్రాచలం మీదగా మహారాష్ట్ర కు 110 కేజీల గంజాయి బుల్లేరో లో తరలిస్తున్న కురవారపు రోడ్డు వీరభద్ర ఫంక్షన్ హాల్ వద్ద పోలీసులు పట్టుకున్నారు... పట్టుకున్న భద్రాచలం పోలీసులు... చిత్తూరు వైపు నుండి భద్రాచలం వైపు వస్తున్న బుల్లెర ఉన్న వ్యక్తులు పోలీస్ వారిని చూసి తప్పించుకొని పారిపోయే ప్రయత్నం చేయగా వాహనాన్ని కొంత దూరం వెంబడించి పట్టుకొని ఆర్టీవో ఆఫీసు వద్ద తనిఖీ చేయగా, 110 ప్రభుత్వ నిషేదిత గంజాయి పాకెట్లను ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.. పట్టుబడిన 110 గంజాయి ప్యాకెట్లు మార్కెట్ విలువ రూ: 1,11,48,300/– ల విలువ చేస్తుందని, పట్టుబడిన 222.966 కేజీల ప్రభుత్వ నిషేదిత గంజాయిని పంచనామా నిర్వహించి పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన నలుగురు వ్యక్తులతో పాటు గంజాయిని విక్రయించిన వ్యక్తి తో పాటు కొనుగోలుచేసి తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.. సోమవారం భద్రాచలం ఎస్పి కార్యాలయం యందు జరిగిన పాత్రికేయుల సమావేశంలో భద్రాచలం ఎస్పి విక్రత్ కుమార్ సింగ్ వెల్లడించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి... కూరపాటి బుచ్చయ్య @ మణి, తండ్రి పేరు: (లేట్) విటల్, వయస్సు: 39 సం:రాలు, వృత్తి: హోటల్ వ్యాపారం, ప్రస్తుత నివాసం: మోతుగూడెం, చింతూరు మండలం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. కలుముల రమేష్, తండ్రి పేరు: గంగయ్య, వయస్సు: 26 సం:లు, వృత్తి: కూలీ & వ్యాపారం, నివాసం: చొప్పుమామిడి @ సుకుమామిడి, మోతుగూడెం, చింతూరు మండలం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. షేక్ షఫీవుద్దిన్ @ అబ్దుల్ జాఫర్, తండ్రి పేరు:



(లేట్) అబ్దుల్ జావిద్, వయస్సు: 55 సం: రాలు, వృత్తి: డ్రైవర్, నివాసం:బృందావన్ కాలని, టోలిచౌక్, హైదరాబాద్. మహమ్మద్ మోసిన్, తండ్రి పేరు: మున్నీర్, వయస్సు: 30 సం: రాలు, వృత్తి: కూలీ మరియు డ్రైవర్, నివాసం: సాలార్జంగ్ కాలని, హైదరాబాద్. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారుగా 30 కోట్ల రూపాయల విలువ గల 6000 కిలోల గంజాయిని జిల్లా పోలీసులు స్వాధీనంచేసుకోవడం జరిగింది. ఇట్టి గంజాయి కేసులతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులపై పీడియాక్టులను నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.. మరో ముగ్గురికి సంబంధించిన ఆస్తులను కూడా జప్తు చేయడం జరిగింది. మరికొంతమందిపై పీడియాక్టు నమోదు చేసేందుకుపోలీసులు జాబితాను సిద్ధం చేస్తున్నారు.ఇట్టి గంజాయిని నేరస్తులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన భద్రాచలం ఎస్సై సీతీష్ ను వారిసిబ్బందిని, సి సి ఎస్ టి ం ఈ కేసు విచారణాధికారి పట్టణ సిఐ నాగరాజు పర్యవేక్షణ అధికారి ఏఎస్పీ భద్రాచలం ప్రత్యేకంగా అభినందించారు.



## సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

**-ఎండీ. జాలాల్ మహమ్మద్**

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )**
సిపిఎం పార్టీ బలపర్చిన అభ్యర్థి పాయం సత్యవతిని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సిపిఎం జిల్లా నాయకులు ఎండీ. జాలాల్ మహమ్మద్ సోమవారం ఓ ప్రకటనలో మర్కోడు గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఒక్కసారి సీపీఎం పార్టీ బలపర్చిన అభ్యర్థికి అవకాశం ఇస్తే మర్కోడు గ్రామ పంచాయతిని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తామని కోరారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా నిరుపేద ప్రజలకు అందేలా చూస్తామన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి జిల్లా అధికారులు సన్మానం.



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**
టేకులపల్లి మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న దివ్యాంగ ఉపాధ్యాయుడు బాణోత్ లక్ష్మా కు జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన , జిల్లా వయో వృద్ధులు వికలాంగులు అభివృద్ధి అధికారి లేనినా, జిల్లా విద్యా శాఖాధి కారి నాగలక్ష్మి లుజిల్లా ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు ను అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టరు ఆదేశాల మేరకు సోమవారం సన్మానము చేసి అవార్డు అందించినట్లు తెలిపారు.అనంతరం బాణోత్ లక్ష్మా మాట్లడుతూ, జిల్లా స్థాయిలో రెండవసారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, కలెక్టర్ కార్యాలయం లో అందుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని , ఇంత పెద్దా ఎత్తున సన్మానించి, సత్కరించిన జిల్లా అధికారులకు పేరు, పేరు నా ధన్యవాదాలు తెలిపారు. రెండవసారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ,మరింత భాధ్యత పెంచిందాని, ఇంకా ఎంతో ఉత్సాహంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భవిత కోర్డినేటర్ అధికారి సైదులు , మెప్మ జిల్లా అధికారి , వికలాంగ ఉద్యోగ ,ఉపాధ్యాయ లు , అన్ని డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళ్తున్న ఏడీ కోటేశ్వరరావుకు ఘనంగా వీడ్కోలు





- **డివిజనల్ ఇంజనీర్గా మహబూబాబాద్ కు బదిలీ**

**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)-**
గత మూడేళ్లుగా ఇల్లందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీ)గా విధులు నిర్వహిస్తూ ప్రజాభిమానం, మన్ననలు అందుకున్న ఏడీ కోటేశ్వరరావు అరుదైన గౌరవాన్ని సాధించారు. ఆయన ఏడీ స్థాయి నుంచి నేరుగా డివిజనల్ ఇంజనీర్ (డీఈ)గా పదోన్నతి పొందడం విశేషం. ఈ పదోన్నతితో ఆయన మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. సాధారణంగా అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ స్థాయి నుంచి డివిజనల్ ఇంజనీర్గా నేరుగా పదోన్నతి లభించడం తెలంగాణ విద్యుత్ శాఖలో చాలా అరుదు. నీతి నిజాయితీకి మారుపేరుగా పలువురీ మన్నలను పొందిన కోటేశ్వరరావు అద్భుత పనితీరు, సమస్యల పరిష్కార ఔత్సాహికత, సిబ్బందితో సమన్వయం కారణంగా ఈ అవకాశం దక్కిందని సహోద్యోగులులు కొనియాడుతున్నారు.

**-ఘనంగా వీడ్కోలు -సన్మానం**

కోటేశ్వరరావు బదిలీ సందర్భంగా ఇల్లందు విద్యుత్ కార్యాలయంలో ఘనమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై, కోటేశ్వరరావును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఈ మహేందర్ మాట్లాడుతూ కోటేశ్వరరావు పనితీరు అందరికీ ఆదర్శమని, ఆయన పదోన్నతి ఇల్లందు డివిజన్కే కాకుండా మొత్తం విద్యుత్ శాఖకు గర్వకారణం అని పేర్కొన్నారు.

**నూతన ఏడీగా కె. రామారావు బాధ్యతలు స్వీకరణ**

కోటేశ్వరరావు బదిలీ అనంతరం ఆయన స్థానంలో కె. రామారావు ఇల్లందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్గా బాధ్యతలు చేపట్టారు. నూతన ఏడీకి అధికారులు, సిబ్బంది హార్దిక స్వాగతం పలికారు. ఇల్లందు ప్రాంత విద్యుత్ సరఫరా కొత్త నాయకత్వంలోనూ సజావుగా సాగాలని సిబ్బంది ఆకాంక్షించారు.కోటేశ్వరరావు పదోన్నతి, బదిలీతో ఇల్లందు విద్యుత్ శాఖలో సంబరాలు నెలకొన్నాయి. ఆయన కొత్త పదవిలోనూ మరిన్ని విజయాలు సాధించాలని సహచరులు హృదయపూర్వకంగా కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీర్ మహేందర్, డివిజన్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, రంగస్వామి, సబ్ ఇంజనీర్ ఎస్ కే నజీర్, కాంట్రాక్టర్. జరుపుల. రాజ్ కుమార్, గోపి, రాము, రమేష్, రత్న కుమార్, బానోత్ రాజేందర్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో విస్తృత ప్రచారం



**కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని రుద్రంపూర్, రాంపురం, అంబేత్కర్ నగర్, గౌతంపుర్ గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఐ.ఎన్.టి.యు.సి. , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఐఎన్.టిసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందులో భాగంగా మహిళలందరికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ మహిళల పట్ల గౌరవాన్ని చాటారన్నారు. ముఖ్యంగా జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని తానే ముందుండి నడిపిస్తూ జిల్లాను అభివృద్ధి చేస్తూ ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్అభ్యర్థులందరినీ భారీ మెజా ర్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్క కార్య కర్త తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, ఐఎన్.టియూసి నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని సోలార్ ప్లాంట్ లను పరిశీలించిన అన్యువల్ సేఫ్టీ టీం మెంబర్స్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**
సింగరేణి సంస్థలో 56 వ అన్యువల్ సేఫ్టీ ఫోర్ట్ నైట్ –2025, కొత్తగూడెం ఏరియా పెనుబల్లి లో ఉన్న 37 ఎం డబ్ల్యూ సోలార్ ప్లాంట్, రామవరం పరిధిలో ఉన్న 10.5 ఎం డబ్ల్యూ సోలార్ ప్లాంట్ లను అన్యువల్ సేఫ్టీ టీం మెంబర్స్, సేఫ్టీ ఇన్స్పెక్షన్ టీం సభ్యుల కన్వీనర్ కే.శ్రీనివాసులు జి.ఎం, (ఈ&ఎం) డబ్ల్యూ.ఎస్.ఎస్, ఈఎం సోమవారం పరిశీలించారు. వీరితో పాటు టీమ్ మెంబర్స్ పి.శ్రీనివాసరెడ్డి, ఎస్. ఈ. (ఈ&ఎం) ఎస్.సి, పాలిటెక్నిక్, పి.నాగేశ్వర్రావు, డిప్యూటీ ఎస్.ఈ. (ఈ&ఎం) పర్ , కార్పొరేట్ , యు.రమేష్ బాబు, డబ్ల్యూ.ఎం.ఐ ఫోర్ మెన్ (ఎలక్ట్రికల్) ఏ.డబ్ల్యూ.ఎస్, కేజీఎమ్., వీరితో పాటు కొత్తగూడెం ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు ఎ.జి.ఎం. (ఈ&ఎం), ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏరియా వర్క్ షాప్, హెచ్.ఓ.డి, జె.క్రిస్టాఫర్, డీజీఎం, 37మ &10.5 మెగా వాట్స్ సోలార్ ప్లాంట్ ఇంచార్జ్ బి.శంకర్, డిప్యూటీ ఎస్.ఈ, వర్క్ షాప్ ఇంజనీర్ టీ.అనిల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం.మధు కృష్ణ,లు పాల్గొన్నారు. 37 మెగా వాట్స్ & 10.5 మెగా వాట్స్ సోలార్ ప్లాంట్లకు సంబంధించిన పవర్ జనరేషన్ గురించి అడిగి తెలుసుకుని అనంతరం పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పనికి ఎస్.ఓ.పి, ఎస్.ఎం.పి. వాడటం గురించి అడిగి తెలుసుకున్నారు. సోలార్ ప్లాంట్ టెక్నీషియన్లకు, సూపర్వైజర్స్ ఇన్చార్జి లకు వారు సూచనలు సలహాలు అందచేశారు. సేఫ్టీ ఇంస్పెక్షన్ టీం అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన టెక్నిషన్ కు బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఇన్చార్జి భాను ప్రకాష్,వీర ఆంజనేయులు, రమణ, మౌనిక్, కిషోర్, మురళి కృష్ణ టెక్నీషియన్స్, శివరాం, రాజశేఖర్, సాయి



కిరణ్, కనకరాజు, దినకర్, విలియం, శేఖర్లు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసగించిన కేసులో ముగ్గురికి శిక్ష

**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**
సింగరేణి సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తామని 2016 వ సంవత్సరంలో నిరుద్యోగులను మోసగించిన కేసులో ముగ్గురికి శిక్ష పడింది. వివరాల్లోకి వెళ్తే సిలువేరు సదానందం, సిలువేరు రమేష్, మచ్చ వెంకన్న అనే వ్యక్తులు పలువురినీ నమ్మించి వారి వద్దనుండి డబ్బులు వసూలు చేశారని, కేసులో ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో అడిగిన వారిని చంపుతామని బెదిరించిన కేసులో వాదోపవాదములు విన్న ప్రిన్సిపల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ టి డి. కీర్తి చంద్రిక రెడ్డి నేరం రుజువైనందున ఇరువురికి మూడు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు రూ 10 వేల జరిమానా విధించినారు.ఇట్టి కేసులో ప్రాసిక్యూషన్ తరపున సర్కిల్ అనిల్ కుమార్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించగా పోషాలు పీసీ, అనంతరాములు, అశోక్ హోంగార్డులు సహకరించారు.



## సర్పంచ్ అభ్యర్థి వాంకుడోత్ బికోజి (అజయ్ ) కి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మేజర్ గ్రామపంచాయతీ గుండాల సర్పంచ్ అభ్యర్థి వాంకుడోత్ బికోజి ( అజయ్) పోటీ చేస్తున్న స్థానానికి సిపిఐ పార్టీ సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆ పార్టీ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ మద్దతు ప్రకటించారు. బికోజి గెలుపు కోసం తమ పార్టీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. సిపిఐ పార్టీ శ్రేణులు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి ఈ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలనీ వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బచ్చల రామయ్య, దారా అశోక్, షేక్ ఖదీర్, షేక్ అబ్దుల్ నబి, ఖాసీం, పాంబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్

**కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ బలపరిచిన వార్డు సభ్యులు**
**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. మండలంలోని రామాంజనేయకాలనీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు పోకల శ్రీలత, దారావత్ మంజు, దారావత్ నాగ ప్రతాప్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు జెవిఎస్ చౌదరి, ఆళ్ల మురళి, ఊకంటి గోపాల్ రావు, జెబి శౌరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, గౌస్ మొయినుద్దీన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి వీరన్నను గెలిపించండి

- అడ్వకేట్ రాధాకృష్ణ పిలుపు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
పంచాయతీ ఎన్నికలలో భాగంగా రంగంలో ఉన్న అభ్యర్థులంతా ప్రచారంలో మునిగారు. చుంచుపల్లి తండా గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరన్న ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజల మనిషిగా ముద్ర వేసుకున్న వీరన్న గెలిపించాలని చుంచుపల్లి తండాకు చెందిన అడ్వకేట్ రాధాకృష్ణ పిలుపునివ్వడంతో పంచాయతీలో చర్చని అంశంగా మారింది. యువ నాయకుడు వీరన్న గత ఐదేళ్లలో గ్రామంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు ప్రజలతో అతడి అనుబంధం ఎనలేనిదిగా ఉందన్నారు. 2019లో పోటీచేసి రెండో స్థానంలో నిలిచిన వీరన్న ప్రజల మధ్యనే ఉండి వారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో



వీరన్న విజయానికి చాలా దగ్గరగా వచ్చి రెండో స్థానంలో నిలిచాడని గుర్తుచేశారు. ఎన్నికల్లో గెలవకపోయినా తన బాధ్యతను వదలలేదని వివరించారు. ప్రజలు సమస్యలతో వస్తే వారికోసం నిలబడ్డ వ్యక్తి వీరన్న అని పేర్కొన్నారు. గ్రామస్తుల కష్టసుఖాల్లో కలిసి నడిచే వ్యక్తిగా వీరన్నకు చుంచుపల్లి తండాలో పేరు ఉందని తెలిపారు. అధికారం లేకపోయినా సేవ చేయగలగడం ఒక నాయకుడి నిజమైన పరీక్ష అన్నారు. ఆ పరీక్షలో వీరన్న నిలబడ్డాడని ఆయనను చుంచుపల్లి తండావాసులు ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పారదర్శకత, గ్రామంలో అవినీతి రహిత విధానాలపై చర్చలు జరుగుతున్న ఈ దశలో యువ నాయకత్వం అవసరమని పలువురు భావిస్తున్నారని ఆయన అన్నారు.గ్రామంలోని ప్రస్తుత సమస్యలను అర్థం చేసుకుని వాటికి ప్రత్యామ్నాయాలను సూచించే నాయకత్వం అవసరమని రాధాకృష్ణ పేర్కొనడం ప్రత్యేకంగా నిలిచింది. కావున 14వ తారీకు జరుగు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వీరన్నకు (బ్యాట్ గుర్తుపై) తండా ప్రజలు తండా ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఎంతో అభివృద్ధి చేశా మరల ఆశీర్వదించండి

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు
- సిపిఐ సర్పంచ్ అభ్యర్థి సరిత ఠాగూర్

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
రామాంజనేయ కాలనీ పంచాయతీని గత ఐదు సంవత్సరంలో ఎంతో అభివృద్ధి చేశానని, అందుకే మీ ముందుకు వచ్చానని, మరోసారి నన్ను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని సిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సరిత ఠాగూర్ అన్నారు. రామాంజనేయ కాలనీ పంచాయతీ పరిధిలోని సైనికపూర్ గాంధీనగర్ కాలనీలో సోమవారం ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. పంచాయతీలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కృషి చేస్తానని, ప్రజల సమస్యలపై పరిష్కరించేందుకు ప్రతి నెలకొకసారి గ్రీవెన్స్ ని ఏర్పాటు చేస్తానని, ఏ సమస్య వచ్చిన 24/7 గంటలు ప్రజల కోసం పనిచేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈనెల 14 న జరిగే పంచాయతీ ఎన్నికల్లో ఫుట్బాల్



గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారం నాని, గూగుల్ రాణి, సెల్వరాజ్, బానోతు అరుణ, ప్రియాంక, కోదూరు నగేష్, సూరయ్య, మోహన్ రావు, నగేష్, బషీర్, శంకర్, నతానియల్, రహీం, సిపిఐ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో పంచాయతీని అభివృద్ధిపథంలో తీసుకెళ్తా

- గౌతంపూర్ పంచాయతీలోని ప్రజలకు నిత్యం అండగా ఉంటా
- పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ఏర్పాటు చేస్తా
- ప్రజలకు అసౌకర్యం కలగకుండా డ్రైనేజీల మరియు రోడ్లు నిర్మాణానికి కృషి చేస్తా
- విస్తృతంగా ప్రచారం చేస్తున్న సిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సపవత్ కళ్యాణి



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని గౌతంపూర్ కాలనీ పంచాయతీ పరిధిలోని అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సిపిఐ పార్టీ గౌతాపూర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సపవత్ కళ్యాణి అన్నారు. పంచాయతీలో సోమవారం ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.గత 2సంవత్సరాలగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తా పంచాయతీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు,అదే విధంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా డ్రైనేజీల మరియు రోడ్లను నిర్మాణానికి కూడా కృషి చేస్తానని, పంచాయతీలో పరిశుద్ధ పారిశుధ్యలోపం లేకుండా నిత్యం గౌతంపూర్ పంచాయతీ లో తిరుగుతూ అభివృద్ధి చేస్తానని అన్నారు, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానన్నారు. పార్టీ నాయకులు మరియు సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకుల సహకారంతో నా గెలుపు తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈనెల 14న జరిగే గౌతంపూర్ పంచాయతీ ఎన్నికల్లో ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని




ఓటర్లను ఆమె అభ్యర్థించారు.




## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**

జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈ నెల 9వ తేదీన తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో విస్తృత ప్రచారం

**కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని రుద్రంపూర్, రాంపురం, అంబేత్కర్ నగర్, గౌతంపుర్ గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఐ.ఎన్.టి.యు.సి. , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఐఎన్.టిసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందులో భాగంగా మహిళలందరికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ మహిళల పట్ల గౌరవాన్ని చాటారన్నారు. ముఖ్యంగా జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని తానే ముందుండి నడిపిస్తూ జిల్లాను అభివృద్ధి చేస్తూ ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, ఐఎన్.టియూసి నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో "కోనేరు చిన్ని"

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పాల్వంచ మండలం జగన్నాధపురం,నగరం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జగన్నాధపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బానోత్ అనిత విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా కోనేరు చిన్ని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే 200 యూనిట్ల ఫ్రీ కరెంటు, రూ 500 కి గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ సర్వీసు అందించడం జరిగిందని గుర్తు చేశారు.ఇదే కాకుండా పేదవాడికి సొంత ఇంటి కళా నెరవేర్చటం,ఎస్సీ వర్గీకరణ,రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మరియు ప్రతి వార్డు సభ్యులను



గెలిపించుకొని రానున్న మూడు సంవత్సరాల ప్రజా ప్రభుత్వంలో మీ గ్రామంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చస్తూ అందరూ ఏకతాటి పై వచ్చి కాంగ్రెస్ పార్టీని విజనందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ భద్రాద్రి డైరెక్టర్ బాదర్ల జోష్ కుమార్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, డైరెక్టర్ పెళ్లి రామిరెడ్డి బాధర్ల నాగేశ్వరావు,ఎక్స్ జెడ్పిటిసి నందానాయక్,మాజీ ఎంపీటీసీ రహదారి శ్రీను, కుమార్, సత్యాలు పెద్దయ్య,ధర్మపురి ప్రసాద్, మాలోతు లోక్య ,తోట కృష్ణారెడ్డి, పెళ్లి సత్యనారాయణ, కామాచారి, మాలోత్ భాస్కర్, ఎస్.కె మోతీయం సాహెబ్, పెళ్లి కార్తిక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### భాగం నారాయణ మృతదేహానికి

# నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని





**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)**

అనారోగ్య కారణంగా భాగం నారాయణ ఆదివారం మృతి చెందారు.ఆయనకు నలుగురు కొడుకులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.భాగం నారాయణ గొప్ప క్రీడాకారుడు ఇంటర్నేషనల్ లెవెల్ అథ్లెటిక్ కాంపిటీషన్ లో చైనా దేశం లో జరిగిన వాకింగ్ పోటీ లో రెండోవ స్థానం సాధించి భారత దేశం కి మంచి పేరు తీసుకొచ్చారు అదేవిధంగా భారత దేశం లో జరిగిన వివిధ రాష్ట్రాల్లో పోటీ లో సైతం 1st ప్లేస్ సాధించగా మరెన్నో మెడల్స్ సాధించడం జరిగి గవర్నమెంట్ తరపున గుర్తింపు కూడా పొందడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు భాగం నారాయణ పార్థివదేహానికి పార్టీ కండువకప్పి, పూలమాల వేసి నివారులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతిష్టను అథెల్టిక్ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో నిలిపినగొప్ప వ్యక్తి , తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారని నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడని కొనియాడారు.సుజాతనగర్ మండలంలోని పాత అంజనాపురం గ్రామంలోని వారి వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు జరిగాయి.దీనిల్ భాగంగా శ్రీనగర్ కాలనీ మాజీ ఉప సర్పంచ్ సిపిఐ నాయకులు లగడపాటి రమేశ్ చంద్ వారి పాడెను మోసి అంత్యక్రియలలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

**జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్ల) శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మూడువిడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. పోలింగ్‌కు ఒక రోజు ముందుగానే మైక్రో అబ్జర్వర్లు తమ తమ పోలింగ్ స్టేషన్లకు చేరుకుని ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభానికి ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ ముగిసిన తరువాత ప్రతి దశలోనూ సూక్ష్మంగా పరిశీలించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి అంశాన్ని నిశితంగా గమనించి, ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలవుతున్నదేనా అనే విషయాన్ని అంచనా వేసి తగిన నివేదికను సాధారణ పరిశీలకులకు సమర్పించాలని శ్రీరామ్ ఆదేశించారు. ఎలాంటి అనుచిత చర్యలు, నిబంధనల ఉల్లంఘనలు గమనించిన వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.జిల్లాలో స్వేచ్ఛా, నిష్పాక్షిక, పారదర్శక



ఎన్నికల నిర్వహణకు సూక్ష్మ పరిశీలకుల సేవలు అత్యంత ముఖ్యమైనవని ఈ సందర్భంగా నోడల్ అధికారి హితవు పలికారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సాయి కృష్ణ, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.